రైలు నుంచి జారి పడి వ్యక్తి మృతి
» గొల్లప్రోలు రైల్వేస్టేషన్ వద్ద ఘటన 7
కారు ఢీకొని ఇద్దరికి తీవ్ర గాయాలు
» సామర్లకోటలో ఘటన 7

భక్తి, శ్రద్ధలతో రంజాన్ వేడుకలు

జిల్లావ్యాప్తంగా రంజాన్ వేడుకలు భక్తి, శ్రద్ధలతో జరిగాయి. మసీదుల్లో ముస్లిం మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముస్లింలు ఒకరికొకరు ఈద్-ఉల్-ఫితర్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.




కాకినాడలో ముస్లిం మతపెద్దను సత్కరిస్తున్న సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు.. కాకినాడలో ప్రత్యేక ప్రార్థనలకు హాజరైన ముస్లింలు



సామర్లకోటలో రంజాన్ వేడుకల్లో పాల్గొన్న పెద్దాపురం ఎమ్మెల్యే చినరాజప్ప, కౌడా చైర్మన్ తుమ్మలబాబు



ఈతకోట వద్ద టోల్‌గేట్.. ధరల బోర్డు మారుస్తున్న సిబ్బంది



టోల్..మోత!

వాహనదారులపై మళ్లీ టోల్ భారం

» సోమవారం రాత్రి నుంచి అమలు
» 10 నెలల్లో రెండు సార్లు
» రూ.5 నుంచి 50 వరకూ పెంపు
» పాస్‌ల రుసుము పెంపుదల
» ఫాస్టాగ్‌లో అదనంగా కట్
» వాహనదారుల ఆందోళన
» ఉమ్మడి జిల్లాలో 6 టోల్‌గేట్లు

టోల్‌చార్జీల బాదుడు మళ్లీ మొదలైంది. టోల్ ప్లాజాల వద్ద వసూలు చేసే రుసుములను పెం చుతూ నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇం డియా తీసుకున్న నిర్ణయం సోమవారం అర్థ రాత్రి 12 గంటలు దాటిన తర్వాత నుంచి అమ ల్లోకి వచ్చింది. పదినెలల వ్యవధిలో రెండోసారి చార్జీలు పెంచడంతో వాహనదారులు షాక్‌కు గురయ్యారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మొత్తంగా ఆరు టోల్ ప్లాజాలు ఉన్నాయి.

(ఆంధ్రజ్యోతి-పిఠాపురం)

ప్రభుత్వం వాహనదారులకు షాక్ వచ్చింది. కేవలం పది నెలల వ్యవధిలోనే రెండు సార్లు టోల్ రుసుములు పెంచడంతో ఆందోళనకు గురవుతున్నారు.సోమవారం అర్ధరాత్రి 12.01 గంటల నుంచి పెంచిన టోల్‌చార్జీలను వసూలు చేయడం ఆరంభించారు.గతేడాది జూన్‌లో పెంచి ఏడాది తిరక్కుండానే మళ్లీ చార్జీలు పెంచడంపై వాహనదారులు టోల్‌ప్లాజా సిబ్బందితో వాగ్వాదానికి దిగుతున్నారు.ఈ పరిస్థితి ఉమ్మడి జిల్లాలోని అన్ని టోల్‌ప్లాజాల వద్ద కనిపించింది. తమ ఫాస్టాగ్‌లో అధికంగా కట్ అయిందంటూ సోమవారం అర్ధరాత్రి తర్వాత పలువురు వాహనదారులు చాలా చోట్ల సిబ్బందిని నిలదీశారు.

పది నెలల్లో రెండో సారి..

అన్ని రకాల నాలుగు చక్రాల వాహనాలు ఆయా టోల్‌గేట్ల వద్ద నిర్ణీత రుసుమును ఫాస్టాగ్ ద్వారా చెల్లించాలి. ఫాస్టాగ్ లేకపోతే చార్జీలు 100 శాతం వరకూ అదనంగా వసూలు చేస్తారు.ఈ చార్జీలను నేషనల్ హైవే అథారిటీ నిర్ణయిస్తుంది. సాధారణంగా రహదారి నిర్మాణానికి అయ్యే వ్యయానికి అనుగుణంగా ఈ చార్జీలను నిర్ణయించి వసూలు చేస్తారు.ఇప్పుడు వీటిని ప్రతి ఏటా పెంచుతున్నారు. 2024-25లో జూన్ 3న టోల్ రుసుములు పెంచగా.. ఈ ఏడాది ఏప్రిల్ 1 నుంచే పెంచుతూ నేషనల్ హైవే అథారిటీ నిర్ణయం తీసుకుంది. దీంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆరు టోల్‌ప్లాజాల్లో పెంపు నిర్ణయం అమల్లోకి వచ్చింది. రుసుముల పెంపులో ఎన్‌హెచ్ ఒక్కొక్క చోట ఒక్కో విధానాన్ని అవలంబించింది. 216వ జాతీయ రహదారిపై ఉన్న టోల్ ప్లాజాల్లో కార్లు, జీపులు, వేన్‌లు ఇతర తేలికపాటి వాహనాలకు ఒకవైపు రుసుమును పెంచలేదు. 24 గంటల వ్యవధిలో తిరిగి వస్తే వసూలు రుసుం మాత్రం పెంచారు.ఎన్‌హెచ్ 16పై మాత్రం అన్ని రకాల టోల్ రుసుములు పెంచి షాక్ ఇచ్చారు. టోల్‌గేట్ పరిధిలో ఉండే వాహనదారులకు ఇచ్చే నెలవారీ పాస్‌ల రుసుములను భారీగా పెంచారు. రూ. 340గా ఉన్న రుసుమును రూ.350 చేశారు.

ఉమ్మడి జిల్లాలో టోల్‌గేట్లు ఇవీ..

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో జాతీయ రహదారి 16పై తుని-రాజమహేంద్రవరం మధ్య కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం కృష్ణవరం,దివాన్‌చెరువు-సిద్ధాంతం మధ్య డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం మండలం ఈతకోట వద్ద టోల్‌ప్లాజాలు ఉన్నాయి. 216వ జాతీయ రహదారిపై కత్తిపూడి-కాకినాడ బైపాస్ మధ్య గొల్లప్రోలు, గురజనాపల్లి-పాశర్లపూడి మధ్య గల కోనసీమ జిల్లా అన్నంపల్లి వద్ద టోల్‌ప్లాజాలు ఉన్నాయి.ఇవన్నీ నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా ఆధీనంలో ఉంటాయి.తూర్పుగోదావరి జిల్లాలో కొవ్వూరు గామన్ బ్రిడ్జిపై,నల్లజర్ల మండలం వీరవల్లి వద్ద రెండు టోల్‌ప్లాజాలు ఉన్నాయి.ఇవి రాష్ట్ర ప్రభుత్వసంస్థ ఏపీఆర్‌డీసీ ఆధీనంలో ఉన్నాయి.

ఈతకోట (రావులపాలెం)

వాహనం	పాతది	కొత్తది
కారు,జీపు,వ్యాన్ -	రూ.120	125
రెండు వైపులా	రూ. 180	185
మినీబస్‌లు -	రూ.195	200
రెండు వైపులా	రూ. 290	300
బస్ లేదా ట్రక్	రూ. 405	420
రెండు వైపులా	రూ. 610	630
వ్యాపార వాహనాలు	రూ.445	460
రెండు వైపులా	రూ.665	690
భారీ వాహనాలు	రూ.445	460
రెండు వైపులా	రూ.665	690
మెషినరీ వాహనాలు	రూ.635	660
రెండు వైపులా	రూ.955	990
అతి భారీ వాహనాలు	రూ.775	805
రెండు వైపులా	రూ.1165	1205
నెలవారీ పాస్‌లు	రూ.340	350

కొవ్వూరు టోల్‌గేట్..(216ఏ)

వాహనం	పాతది	కొత్తది
కారు,జీపు,వ్యాన్ -	రూ.72	72
రెండు వైపులా	రూ. 108	110
మినీబస్‌లు -	రూ.108	110
రెండు వైపులా	రూ. 158	162
బస్ లేదా ట్రక్	రూ. 213	219
రెండు వైపులా	రూ. 320	328
వ్యాపార వాహనాలు	రూ.309	317
రెండు వైపులా	రూ.463	475

కృష్ణవరం (కిర్లంపూడి)

వాహనం	పాతది	కొత్తది
కారు,జీపు,వ్యాన్ -	రూ. 105	110
రెండు వైపులా	రూ. 160	165
మినీబస్‌లు -	రూ. 170	180
రెండు వైపులా	రూ. 260	265
బస్ లేదా ట్రక్	రూ. 360	375
రెండు వైపులా	రూ. 540	560
వ్యాపార వాహనాలు	రూ.395	410
రెండు వైపులా	రూ.590	610
మెషినరీ వాహనాలు	రూ.560	585
రెండు వైపులా	రూ.850	880
అతి భారీ వాహనాలు	రూ.690	715
రెండు వైపులా	రూ.1035	1070

అన్నంపల్లి (ముమ్మిడివరం)

వాహనం	పాతది	కొత్తది
కారు,జీపు,వ్యాన్ -	రూ. 60	60
రెండు వైపులా	రూ. 90	95
మినీబస్‌లు -	రూ. 95	100
రెండు వైపులా	రూ. 145	150
బస్ లేదా ట్రక్	రూ. 205	210
రెండు వైపులా	రూ. 305	315
వ్యాపార వాహనాలు	రూ.225	230
రెండు వైపులా	రూ.335	245
మెషినరీ వాహనాలు	రూ.320	330
రెండు వైపులా	రూ.480	495
అతి భారీ వాహనాలు	రూ.390	405
రెండు వైపులా	రూ.585	605

గొల్లప్రోలు టోల్‌గేట్

వాహనం	పాతది	కొత్తది
కారు,జీపు,వ్యాన్ -	రూ. 50	50
రెండు వైపులా	రూ. 75	80
మినీబస్‌లు -	రూ. 80	85
రెండు వైపులా	రూ. 120	125
బస్ లేదా ట్రక్	రూ. 170	175
రెండు వైపులా	రూ. 255	265
వ్యాపార వాహనాలు	రూ.185	195
రెండు వైపులా	రూ.280	290
మెషినరీ వాహనాలు	రూ.270	275
రెండు వైపులా	రూ.400	415
అతి భారీ వాహనాలు	రూ.325	340
రెండు వైపులా	రూ.490	505

వీరవల్లి (నల్లజర్ల)

వాహనం	పాతది	కొత్తది
కారు,జీపు,వ్యాన్ -	రూ. 160	165
రెండు వైపులా	రూ. 240	245
మినీబస్‌లు -	రూ. 255	265
రెండు వైపులా	రూ. 385	400
బస్ లేదా ట్రక్	రూ. 535	555
రెండు వైపులా	రూ. 805	835
వ్యాపార వాహనాలు	రూ.585	605
రెండు వైపులా	రూ.880	910
మెషినరీ వాహనాలు	రూ.840	870
రెండు వైపులా	రూ.1265	1310
అతి భారీ వాహనాలు	రూ.1025	1060
రెండు వైపులా	రూ.1540	1595

ఎల్‌ఆర్‌ఎస్ గడువు

ముగిసినట్లే!



» ఆమోదించిన దరఖాస్తులకు ఫీజులు చెల్లింపునకు ఇక అవకాశం లేనట్లే!
» జిల్లాలో మొత్తం 4258 దరఖాస్తులు
» 2653 దరఖాస్తుల పరిశీలన ఇప్పటికే పూర్తి
» వచ్చింది రూ.37.56కోట్లపైనే..
» రిజిస్ట్రేషన్‌శాఖ సర్వర్‌తో ఎల్‌ఆర్‌ఎస్ పోర్టల్ అనుసంధానం

కార్పొరేషన్(కాకినాడ), మార్చి 31(ఆంధ్రజ్యోతి): ఎల్‌ఆర్‌ఎస్ గడువు ముగిసింది. పట్టణాల్లో అక్రమ లేఅవుట్ల క్రమబద్ధీకరణ ప్రక్రియ ద్వారా ఇప్పటికే ఆమోదించిన దరఖాస్తులకు ఫీజులు చెల్లించి క్రమబద్ధీకరించుకునేందుకు పురపాలకశాఖ అన్ని ఏర్పాట్లు చేసింది. ఈశాఖ పరిధిలో ఉన్న ఎల్‌ఆర్‌ఎస్ పోర్టల్‌ను ఫీజు చెల్లింపులకు వీలుగా రిజిస్ట్రేషన్లశాఖ సర్వర్‌కు అనుసంధానం చేసింది.

ఆన్‌లైన్‌లో నేరుగా చెల్లించేలా...

ఆమోదం పొందిన వెంచర్లకు సంబంధించి ప్లాట్ల వారీగా ఫీజులను రిజిస్ట్రేషన్లశాఖకు ఆన్‌లైన్‌లో నేరుగా చెల్లించేలా ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఇందుకోసం మున్సిపాల్టీలు, కార్పొరేషన్లు, పట్టణాభివృద్ధి సంస్థలు, నగర పంచాయతీల్లో.. జిల్లావ్యాప్తంగా 4258 దరఖాస్తులు వచ్చాయి. వీటిలో 2653 దరఖాస్తులు ప్రక్రియ పూర్తయింది. వీటిద్వారా ఆయా సంస్థలకు రూ.37.56కోట్లపైబడి ఆదాయం వచ్చింది. ఎల్‌ఆర్‌ఎస్ పోర్టల్లో క్రమబద్ధీకరించాల్సిన ప్లాట్‌కు ప్రభుత్వం ఆమోదం తెలిపిన వెంటనే దరఖాస్తుదారుడే నేరుగా ఇంటి నుంచి ఆన్‌లైన్, యూపీఐ, క్రెడిట్, డెబిట్ కార్డుల ద్వారా రిజిస్ట్రేషన్లశాఖకు ఫీజు చెల్లించేలా సాఫ్ట్‌వేర్‌ను అప్‌డేట్ చేశారు.

రూ.37.56కోట్ల చెల్లింపులు

జిల్లాలోని కాకినాడ నగరపాలక సంస్థ, కాకినాడ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ, పెద్దాపురం, పిఠాపురం, సామర్లకోట, తుని మున్సిపాల్టీలు, గొల్లప్రోలు, ఏలేశ్వరం నగర పంచాయతీల్లో ఇప్పటివరకు ఎల్‌ఆర్‌ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న 4258 దరఖాస్తుల్లో 2653 దరఖాస్తుల పరిశీలన ఇప్పటికే పూర్తయింది. వీటిలో ఎలాంటి అభ్యంతరాలు లేని 196 దరఖాస్తులకు ఫీజు చెల్లింపు కోసం పురపాలక శాఖ గతంలోనే సమాచారం ఇచ్చింది. వీరిలో 4258 దరఖాస్తులకు సంబంధించి రూ.37.56 కోట్ల చెల్లింపులు కూడా జరిగాయి.

కాకినాడ నగరపాలక సంస్థ

కాకినాడ నగరపాలక సంస్థకి 204 దరఖాస్తులకు 170 దరఖాస్తులు పరిశీలించారు. 17 దరఖాస్తులు వివిధ కారణాలతో తిరస్కరించారు. ఏడు దరఖాస్తులకు డాక్యుమెంట్ షార్ట్‌ఫల్ ఇచ్చారు. 8 దరఖాస్తులకు పెండింగ్ ఫీజు చెల్లించమని కోరారు. రెండు దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయి. వీటికిగాను రూ.9.36కోట్లు ఆదాయం వచ్చింది.

కాకినాడ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ

3195 దరఖాస్తులకు 2007 దరఖాస్తులు ఆమోదం పొందాయి. 254 దరఖాస్తులు తిరస్కరించారు. 573 దరఖాస్తులు షార్ట్ నోటీసులు ఇచ్చారు. 180 దరఖాస్తులకు ఫీజు బ్యాలెన్స్ కట్టాల్సి ఉంది. 101 దరఖాస్తులు అండర్ ప్రాసెస్‌లోఉన్నాయి. వీటికిగాను రూ.20.73 కోట్లు ఆదాయం వచ్చింది.

మున్సిపాల్టీలు, నగర పంచాయతీల్లో..

పెద్దాపురం, పిఠాపురం, సామర్లకోట, తుని మున్సిపాల్టీల్లో మొత్తం 482 దరఖాస్తులు వచ్చాయి. 421 దరఖాస్తులకు ఆమోదం లభించింది. 18 దరఖాస్తులను తిరస్కరించారు. 27 దరఖాస్తులు షార్ట్‌ఫాల్ చూపించారు. ఆరు దరఖాస్తులకు ఫీజు బ్యాలెన్స్ కట్టాల్సి ఉంది. వీటికిగాను రూ.6.42కోట్ల ఆదాయం వచ్చింది.

గొల్లప్రోలు, ఏలేశ్వరం నగరంచాయతీలకు 72 దరఖాస్తులు వచ్చాయి. 64 దరఖాస్తులు ఆమోదం పొందాయి. ఏడు దరఖాస్తులు రిజెక్ట్ చేశారు. ఒక దరఖాస్తుకు మాత్రం పెండింగ్ పేమెంట్ చెల్లించాల్సి ఉంది. వీటికిగాను రూ.46.90లక్షలు ఆదాయం వచ్చింది.

ఫిలిప్పీన్స్‌కు తెలంగాణ బియ్యం

» కాకినాడ పోర్టు నుంచి ఎగుమతి
» జెండా ఊపి ప్రారంభించిన ఆ రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



మొయిన్‌లో..

నేటి నుంచి యథావిధిగా.. పోర్టిఫైడ్ రైస్ పంపిణీ

» పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా చేస్తే చర్యలు
» ఈనెల 30 వరకు ఈకేవైసీకి నమోదుకు గడువు: జేసీ

కలెక్టరేట్(కాకినాడ), మార్చి 31(ఆంధ్రజ్యోతి): పోర్టిఫైడ్‌రైస్ ఎండీయూ వాహనాల ద్వారా ఇంటింటికీ కార్డుదారులకు మంగళవారంనుంచి యథావిధిగా పంపిణీ ప్రారంభం అవుతుందని జేసీ రాహుల్‌మీనా తెలిపారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఆహార భద్రత చట్టం, 2013 ప్రకారం దారిద్ర్యరేఖకు దిగువనఉన్న ప్రతి ఒక్కరికీ ఆహారం అందుబాటులో ఉంచడానికి తెల్లకార్డుదాలకు, ఏఏవైకార్డుదారులకు బియ్యం, నిత్యావసరవస్తువులు 420 ఎండీయూ వాహనాల ద్వారా ఇంటింటికీ పంపిణీ చేస్తామన్నారు. ప్రభుత్వం మంచి ఉద్దేశ్యంతో ప్రజలకు పౌష్టికాహారం అందించడానికి పోర్టిఫైడ్‌రైస్ కేరనెల్స్ బలవర్ధకమైన ఆహారం విటమిన్ బీ12, ఏ, ఐరన్, క్యాల్షియం, ఇతర పోషక విలువలు కలిగిన ఈ పోర్టిఫైడ్‌రైస్‌ను కార్డుదారులకు జిల్లాల్లో 6,43,161మందికి అందిస్తోందన్నారు. కొంతమంది దళారులు కార్డుదారులనుంచి నగదు ఆశ చూపి బియ్యం అక్రమ పద్ధతిలో కొనుగోలు చేసి బ్లాక్ మార్కెటింగ్ చేస్తున్నారన్నారు. బియ్యం, కోళ్లఫారంలకు, చేపల చెరువులకు, కాకినాడ పోర్టు ద్వారా ఇతర దేశాలకు అక్రమంగా తరలించిన వారిపై నిత్యావసర వస్తువుల చట్టం 1955 ప్రకారం, క్రిమినల్ చర్యలు తీసుకుంటామన్నారు. పీడీఎస్ బియ్యం అక్రమ వ్యాపారులపై కాకినాడ జిల్లాలో 2023లో 70 కేసులు, 2024లో 85కేసులు, 2025లో ఇప్పటివరకు 32 కేసులు నమోదు చేశామన్నారు. అత్యధికంగా మార్చిలో 13కేసులు నమోదు చేశామన్నారు. ప్రస్తుతం ఈకేవైసీ తప్పనిసరి అని, జిల్లాలో 6,43,161 కార్డుదారులకు సంబంధించి ఇప్పటివరకు 18,31,681మందికిగాను 16,52,981 మందికి పూర్తి చేశామని, ఇంకా 1,78,700మందికి పూర్తి చేయాల్సి ఉందన్నారు. ఈనెల 30 వరకు గడువు పెంచారన్నారు.

కానరాని 'ప్రత్యేక' ముద్ర

» కాకినాడ కార్పొరేషన్‌కు మరో ఆరు నెలలు ప్రత్యేకాధికారిని పొడిగిస్తూ ఉత్తర్వులు
» స్మార్ట్‌సిటీ పెండింగ్ నిధుల విడుదలపై కానరాని స్పష్టత

(కాకినాడ-ఆంధ్రజ్యోతి)

అనుకున్నదొక్కటి.. అవుతున్నది మరొక్కటి.. కాకినాడ నగరపాలక సంస్థపై ప్రత్యేక పాలన ముద్ర కనిపించడం లేదు. పాలకవర్గం పదవీ కాలం పూర్తయ్యి రెండున్నరేళ్లు దాటుతోంది. ఈ కాలంలో ప్రత్యేకాధికారి పాలన పొడిగించారు. జిల్లా కలెక్టర్ నగరపాలక సంస్థ ప్రత్యేకాధికారిగా వ్యవహరిస్తున్నారు. ఆరునెలలకోసారి చొప్పున ఐదుసార్లు ప్రత్యేకాధికారి పదవీకాలాన్ని పొడిగిస్తూ వస్తోంది. తాజాగా మరో ఆరునెలలు ప్రత్యేకాధికారి పదవీకాలాన్ని పొడిగిస్తూ మున్సిపల్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్.సురేష్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.

కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికలు 2017లో జరిగాయి. అంతకుముందు 2005లో ఎన్నికలు జరగ్గా.. ఆ పాలకవర్గ పదవీకాలం 2010లో ముగిసింది. అనంతరం సుదీర్ఘ కాలంపాటు ఎన్నికలు జరగలేదు. కాకినాడ చుట్టుపక్కల గ్రామాల విలీనంపై ఆటంకాలు, జనాభా లెక్కల సేకరణలో జాప్యం తదితర కారణాలతో 2017 వరకు ఎన్నికల ఊసులేకుండా పోయింది. అప్పటి టీడీపీ ప్రభుత్వం దీనిపై ప్రత్యేక దృష్టిసారించి ఎట్టకేలకు 2017లో మున్సిపల్ ఎన్నికలు నిర్వహించింది. ఈ ఎన్నికల్లో టీడీపీ మేయర్ పీఠాన్ని కైవసం చేసుకుంది. 2019లో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో అనేక పరిణామాల మధ్య మేయర్ పీఠాన్ని ఆ పార్టీ దక్కించుకుంది. 2022, సెప్టెంబర్ 16తో ఆ పార్టీ పదవీకాలం పూర్తయింది. అప్పటినుంచి ఇప్పటి వరకు జిల్లా కలెక్టర్లే ప్రత్యేకాధికారులుగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికి ఐదుసార్లు ప్రత్యేకాధికారి పాలన పొడిగింపు జరగ్గా నలుగురు కలెక్టర్లు ప్రత్యేకాధికారులుగా బాధ్యతలు నిర్వర్తించారు. జిల్లా పాలనపై తలమునకలైన వీరికి నగరపాలక సంస్థపై పట్టు చిక్కని పరిస్థితులు ఎదురవుతున్నాయి. ఈ స్థితిలో కాకినాడ కార్పొరేషన్‌కు ఎన్నికలు నిర్వహించాలని ప్రజా సంఘాలు గట్టిగా నినదిస్తున్నాయి. ఇటీవల మున్సిపల్ శాఖమంత్రి నారాయణ కాకినాడ వచ్చిన సందర్భంలో కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల ప్రస్తావన వచ్చింది. దీనిపై ఆయన స్పందిస్తూ త్వరలోనే న్యాయపరమైన చిక్కులు తొలగించి ఎన్నికలు నిర్వహిస్తామన్నారు.

కాకినాడ ప్రజలు చెత్త, దోమల సమస్యలతో సతమతమవుతున్నారు.దోమల నివారణకు ఫాగింగ్ ఊసేలేకుండా పోయింది. డంపింగ్ యార్డుకు చెత్త తరలింపు కూడా నిలిచిపోయింది. తాగునీరు పసరు రంగుతో సరఫరా అవుతున్న పరిస్థితులు ఇటీవల నెలకొన్నాయి. రోజుకు 240 మెట్రిక్ టన్నుల చెత్త వెలువడుతుండగా దాన్ని డంపింగ్‌యార్డుకు పూర్తిగా తరలించట్లేదు.

చివరికి కన్నీళ్లే మిగిలాయ్!



పంటకోత ప్రయోగం చేస్తున్న రైతులు, దిగుబడులపై తూకం

» సగానికి పడిన దిగుబడులు
» ఎకరాకు 30 బస్తాలే పంట
» ముంచిన ప్రైవేటు డీలరు
» విత్తనాలే కారణమని ఆరోపణ
» రైతాంగం లబోదిబో

సామర్లకోట, మార్చి 31(ఆంధ్రజ్యోతి): ప్రైవేటు షాపులవద్ద కొనుగోలు చేసిన విత్తనాల కారణంగా దిగుబడులు తగ్గడంతో రైతులు లబోదిబోమంటున్నారు. సామర్లకోట మండలం పెదబ్రహ్మదేవం, వేట్లపాలెం, చిన బ్రహ్మదేవం గ్రామాలకు చెందిన 65మంది రైతులు సుమారు 200 ఎకరాలకు సరిపడా ఎంటీయూ 1153 రకం వరి విత్తనాలు కోనసీమ జిల్లా రామచంద్రపురంలోని ఒక ప్రైవేటుషాపువద్ద గతేడాది నవంబరు 19న కొనుగోలు చేశారు. ఆ విత్తనాలతో రబీ సాగు చేశారు. ప్రస్తుతం కోతలు కోసి నూర్పిళ్లు చేయగా ఎకరాకు కేవలం 30నుంచి 35 బస్తాలు మాత్రమే దిగుబడులు రావడంతో రైతులు లబోదిబోమంటున్నారు. సమీప పొలాల్లో ఇతర రకాలు సాగు చేసినవారికి ఎకరాకు 55నుంచి 60 బస్తాల వరకూ దిగుబడులు వచ్చాయి. దీంతో ఎకరాకు 50 శాతం పంట దిగుబడులు నష్టపోయినట్టు బాధిత రైతులు వాపోయారు. రామచంద్రపురం ప్రైవేట్ దుకాణం నుంచి 80 బ్యాగుల వరకూ కొనుగోలు చేసి నష్టపోయామని వారు ఆవేదన చెందారు. తమకు జరిగిన నష్టాన్ని సామర్లకోట మండల వ్యవసాయాధికారులకు తెలియజేసి పంటపొలాలను అధికారులకు చూపించామన్నారు. తాము విత్తనాల కొనుగోలుకు సంబంధించి విక్రయదారుడి నుంచి రశీదులు సైతం పొందామని తెలిపారు. అధికారుల సూచనల మేరకు మండల వ్యవసాయ సిబ్బంది, ప్రైవేట్ సీడ్స్ విక్రయదారుల సమక్షంలో పంటకోతలు, మాసూళ్లు చేయగా అదేరీతిలో ఎకరాకు 30 నుంచి 35 బస్తాలు మాత్రమే ధాన్యం దిగు బడులు అయ్యాయన్నారు. తమకు జరిగిన నష్టాన్ని అంచనా వేసేందుకుగానీ పంట పరిశీలించేందుకు వ్యవసాయ ఉన్నతాధికారులు, శాస్త్రవేత్తలు ఎవరూ రాలేదన్నారు. న్యాయం చేయాలని మూడు గ్రామాలకు చెందిన రైతులు అటపాకల సూర్యప్రసాద్, దూళ్ల నాగన్న, తోటకూర దుర్గారావు, తోటకూర వెంకటేశ్వరరావు, పంచదార ఏసు, గోలి అశోక్, కందికొండ చక్రం, వల్లూరి పాపారావు, కొండ పల్లి కిరణ్‌దొర, వల్లూరి శ్రీనివాస్, పెంకే వీర వెంకట సత్యనారాయణ, బిక్కిన వీవీ సత్యప్రసాద్, గంద్రోతుల శ్రీను, పోలిరెడ్డి ముసలయ్య తదితర రైతులు డిమాండ్ చేశారు. తమకు జరిగిన నష్టంపై విత్తనాలు అమ్మిన దుకాణదారుడిని కలిసి ప్రశ్నించగా తనకేమీ తెలియదని ముఖం చాటేస్తున్నట్లు రైతులు చెప్పారు. బాధిత రైతులు పెద్దాపురం ఎమ్మెల్యే చినరాజప్ప దృష్టికి శుక్రవారం తమ సమస్యను తీసుకెళ్లారు. ప్రభుత్వం సత్వరం స్పందించి తమ పంటపొలాలు పరిశీలించి నష్టపరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని బాధిత రైతులు కోరుతున్నారు.

అల్లాహే..అల్లా


రాజమహేంద్రవరంలో కౌగిలించుకుని శుభాకాంక్షలు తెలియజేసుకుంటున్న చిన్నారులు


కాకినాడలో....




కాకినాడలో జేఎన్‌టీయూకే సెంటర్ వద్ద నమాజ్ చేస్తున్న చిన్నారులు

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా సోమవారం రంజాన్ పండుగను ముస్లింలు భక్తిశ్రద్ధలతో చేసుకున్నారు. మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అలింగనం చేసుకుని పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు


అమలాపురంలో..




రంజాన్ సందర్భంగా రాజమహేంద్రవరంలో ఓ మసీదులో ముస్లింలు, నెహ్రూ నగర్‌లో ప్రార్థనలో పాల్గొన్న చిన్నారులు


మామిడికుదురులో ప్రార్థనలు చేస్తున్న ముస్లిం సోదరులు

కబళించిన కారు!

బైక్‌ను ఢీకొనడంతో ఇద్దరు మృతి

కొంతమూరులో ఘటన


సంఘటనా స్థలంలో బైక్


ఘటనా స్థలంలో...




వెంకటేష్(ఫైల్)


నాగబాబు(ఫైల్)

రాజానగరం, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): కారు రూపంలో వచ్చిన మృత్యువు ఇద్దరిని కబలించి రెండు కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. తూర్పుగోదావరి జిల్లా రాజానగరం పోలీస్‌స్టేష న్ పరిధిలోని కొంతమూరులో సోమవారం తెల్లవారు జామున జరిగిన ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కొంతమూరు లోని కళ్యాణ్‌నగర్‌కు చెందిన ఒంటెద్దు వెంకటేష్ (29) బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పనిచేస్తు న్నాడు. ఉగాది సందర్భంగా స్వగ్రామం వచ్చాడు. రాజమహేంద్రవరంలోని స్నేహితులను కలిసేందుకు వెళ్లాడు. తిరిగి ఇంటికి వచ్చేం దుకు మోరంపూడికి చెందిన ర్యాపిడో బైకిస్టు ఈర్ల నాగబాబు(43)ను ఆశ్రయించాడు. ర్యాపిడో బైక్‌పై ఇద్దరు కొంతమూ రుకు వస్తుండగా మార్గ మధ్యంలో మనీషా ఫంక్షన్ హాల్ సమీపంలో రాత్రి 2 గంటల సమయంలో వెనుక వైపు నుంచి వేగంగా వస్తున్న కారు వీరు ప్రయాణిస్తున్న మోటార్‌సైకిల్‌ను బలంగా ఢీకొంది. ప్రమాదానికి కారణమైన కారులో ఉన్న యువకులు మద్యం మత్తులో ఉన్నట్టుగా తెలిసింది. దీంతో మద్యం మత్తు ఆ రెండు కుటుంబాలను తీవ్ర విషాదంలోకి నెట్టింది. ఈ ప్రమాదంలో వెంకటేష్‌ను కారు దాదాపు కిలోమీటర్ మేర ఈడ్చుకుంటూ వెళ్లింది. వెంకటేష్ తలకు బలమైన గాయాలు కావ డంతో అక్కడికక్కడే మరణించాడు. నాగబాబుకు కూడా బలమైన గాయాలయ్యాయి. సంఘటనా స్థల ంలో కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్న తరుణంలో చికిత్స కోసం రాజమహేంద్రవరం తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతిచెందినట్టు వైద్యులు ధ్రువీకరిం చారని రాజానగరం పోలీసులు తెలిపారు. ప్రమాదా నికి కారణమైన కారు ఆగకుండా వెళ్లిందని, మృతుల కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు. మృతదేహాలను పోస్టుమా ర్టం నిమిత్తం రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తరలించామన్నారు. ఈ మేరకు రాజానగరం ఎస్‌ఐ మనోహర్ కేసును దర్యాప్తు చేస్తున్నారు.

కారు ఢీకొని ఇద్దరికి తీవ్రగాయాలు

ఒకరి పరిస్థితి విషమం


క్షతగాత్రులు

సామర్లకోట, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా సామర్లకోట మండలం వేట్లపాలెం కెనాల్ రోడ్డులో సోమవారం జరిగిన ప్రమాదంలో మోటార్ సైకిల్‌పై సామర్లకోట వైపు వెళ్తున్న దంపతులు తీవ్రంగా గాయపడ్డారు. తూర్పు గోదావరి జిల్లా అనపర్తికి చెందిన నలుగురు మైన ర్లుతో మరొక మైనరు కారును వేగంగా నడుపుతూ వేట్లపాలెం వద్ద మోటార్ సైకిల్ ను ఢీకొనడమే గాక సుమారు 100 అడు గుల దూరం వరకూ ఈడ్చుకుంటు వెళ్లడం తో తలలకు బలమైన గాయాలయ్యాయి. వేట్లపాలేనికి చెందిన గద్దే లక్ష్మీనారాయణ తన భార్య వీరవెంకట శిరీషతో కలిసి మో టార్‌సైకిల్‌పై కాకినాడ వెళ్తుండగా వెంకటే శ్వరస్వామి గుడి వద్దకు వచ్చేసరికి సామర్లకోట నుంచి బిక్కవోలు వెళుతున్న కారు అతివేగంగా ఢీకొనడంతో ఈ ప్రమాదం జరి గింది. బాధితులను కారులో కాకినాడ ప్రభు త్వాసుపత్రికి తరలించారు. ప్రమాదానికి కారణమైన కారును సామర్లకోట పోలీసులు స్వాధీనం చేసుకుని నలుగురు మైనర్లను అదుపులోకి తీసుకున్నారు. సామర్లకోట పో లీసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వశిష్ట నదిలోకి దూసుకెళ్లిన కారు

నలుగురు యువకులు సురక్షితం


నదిలోకి దూసుకువెళ్లిన కారు

ఆత్రేయపురం, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): కోనసీమ జిల్లా వశిష్ట గోదావరి నది లోకి పాత ఆనకట్ట మీద నుంచి కారులో సోమవారం సాయంత్రం నిడదవోలుకు చెందిన ఓ కారులో సుమారు నలుగురు యువకులు వెళ్లారు. కారు అదుపుతప్పి దిగువకు దూసుకుపోయింది. గోదావరిలో నీరు లేకపోవడంతో కారులో ఉన్న యువకులు సురక్షితంగా బయటపడ్డారు.

దేవదాయ మంత్రికి వెంకన్న కల్యాణోత్సవాల ఆహ్వానం


మంత్రికి ఆహ్వాన పత్రికను అందిస్తున్న ఆలయ ఉపకమిషనరు చక్రధరరావు

ఆత్రేయపురం, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా వాడ పల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి దివ్య కల్యాణమహో త్సవం ఏప్రిల్ 7 నుంచి వారం రోజుల పాటు నిర్వహించనున్నారు. 8న రథోత్సవం, తీర్థం, క ల్యాణోత్సవం నిర్వహించనున్నారు. ఈ నేప థ్యంలో రాష్ట్ర దేవదాయ శాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి కల్యాణోత్సవ ఆహ్వాన ప త్రికను ఆలయ ఉకమిషనరు నల్లం సూర్యచక్ర ధరరావు స్వయగా అమరావతి క్యాంపు కార్యాల యానికి వెళ్లి అందజేశారు. స్వామివారి చిత్ర పటం, తీర్థప్రసాదాలను కూడా అందజేశారు.

వెంకన్న ఆలయంలో ఆర్జేసీ పూజలు

వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో సోమవారం రాత్రి ద్వారక తిరుమల ఆర్జేసీ ఎన్వీ.సత్యనారాయణమూర్తి స్వామివారిని దర్శి ంచుకున్నారు. అర్చక బృందం ఆలయ మర్యాద లతో స్వాగతం పలికారు. దర్శానంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితుల ఆశీర్వ చనం అందుకున్నారు. ఆయనతో పాటు వచ్చిన దేవస్థానం అధికారులు స్వామివారిని దర్శించు కున్నారు. స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరిం చారు. ఆలయ ఉపకమిషనరు నల్లం సూర్యచ క్రధరరావు స్వామి చిత్రపటం అందచేశారు.


వాడపల్లి వెంకన్న ఆలయంలో ఆర్జేసీకి స్వామివారి చిత్రపటం అందచేస్తున్న దృశ్యం

మడికి అంతర్‌రాష్ట్ర కూరగాయల మార్కెట్ సమయాలు మార్పు

ఉదయం 5 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు రెండుసార్లు నిర్వహణ

ఆలమూరు, మార్చి 31(ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం మడికి నాలుగు లైన్ల జాతీయ రహ దారికి చెంత ఉన్న అంతర్‌రాష్ట్ర కూరగాయల మార్కెట్ వేళలను మార్పు చేసినట్టు మార్కెట్ కమిటీ అధ్యక్షుడు పాలూరి సత్తిబాబు ఒక ప్రక టనలో వెల్లడించారు. ఉదయం 5 గంటల నుంచి మార్కెట్‌లో కొనుగోలు, అమ్మకాలు జరు గుతాయి. మధ్యాహ్నం 1గంట నుంచి మార్కెట్ తిరిగి ప్రారంభై 5గంటల వరకు జరుగతుంది. రోజుకు రెండుసార్లు ఈ మార్కెట్ నిర్వహిస్తా రు. మారిన వేళలు ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వస్తాయని సత్తిబాబు తెలిపారు. ఈవేళలు పా టించకుండా రైతులు లేదా వ్యాపారులు మార్కె ట్‌లో అమ్మకాలు, కొనుగోలు చేస్తే రూ.2వేలు జరిమానా విధిస్తున్నట్టు హెచ్చరించారు. ఇప్ప టివరకు మార్కెట్‌లో వేలాపాల లేకపోవడం వల్ల అటు రైతులు, ఇటు కొనుగోలుదారులకు సమన్వయం కుదరక నష్టం వాటిల్లుతుంది. ఈ విషయాన్ని గుర్తించి మార్కెట్ కమిటీ ఈ నిర్ణ యాన్ని తీసుకుంది. ఈ మార్కెట్‌కు ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల నుంచి పెద్దఎత్తున కూరగాయలను రైతులు తీసుకొస్తారు. వ్యాపార స్తులు కూడా వివిధ జిల్లాలు, దూరప్రాంతాల నుంచి ఇక్కడికి వస్తుంటారు. కచ్చితమైన సమయాలు ఇప్పటివరకు పాటించకపోవడం వల్ల రైతులు ఎప్పుడూ కూరగాయలు తేవాలో కొనుగోలుదారులు ఎప్పుడు రావాలో తెలియని అయోమయ పరిస్థితి నెలకొంది. అందుకనే ఈ సమయాలను నిర్ణయించామని, ఆ సమయా ల్లోనే అమ్మకాలు, కొనుగోలు జరుగుతాయని మార్కెట్ కమిటీ అధ్యక్షుడు సత్తిబాబు వివరిం చారు. దూరప్రాంతాల నుంచి వచ్చే రైతులు, వ్యాపారస్తులు వేళలను గుర్తించాలని కోరారు.

క్షణాల్లో కారు దగ్ధం

త్రుటిలో తప్పిన ప్రమాదం

సురక్షితంగా బయటపడ్డ దంపతులు


అనంతపల్లి టోల్‌ప్లాజా వద్ద దగ్ధం అవుతున్న కారు

నల్లజర్ల, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): కర్నూల్ నుంచి రాజమహేంద్రవరం వెళ్తున్న కారు అనంతపల్లి టోల్‌ప్లాజా వద్ద ఆదివారం సాయంత్రం అగ్నికి ఆహుతైంది. వివరాలు ఇలా ఉన్నాయి. సీఆర్పీఎఫ్ అసిస్టెంట్ కమాం డెంట్ రత్నం తన భర్త మహేశ్‌తో కర్నూల్ నుంచి రాజమహేంద్రవరం వెళ్తున్నారు. అనం తపల్లి టోల్ ప్లాజా వద్దకు కారు రాగ ఇంజన్ లో సమస్య ఏర్పాడి కాలిపోతున్న వాసన రా వడంతో హుటాహుటిన కారు రోడ్డుపక్కకు నిలిపి ఇద్దరు దిగిపోయారు. ఒక్కసారిగా ఇం జన్ నుంచి మంటలు వచ్చి అందరు చూ స్తుండగానే క్షణల్లో కారు మొత్తం దగ్ధం అ య్యింది. సురక్షింతంగా బయటపడ్డ దంప తులు మరో వాహనంలో వారి గమ్య స్థానా నికి వెళ్లిపోయారు. దీనిపై ఎటువంటి ఫిర్యా దు అందలేదని సీఐ వై.రాంబాబు తెలిపారు.

ఆలోచింపచేసిన నాటికలు

ఉగాది ఆహ్వాన నాటిక పోటీల్లో భాగంగా రెండోరోజు మూడు ప్రదర్శనలు


రావులపాలెంలో స్వేచ్ఛ నాటిక ప్రదర్శిస్తున్న కళాకారులు

రావులపాలెం, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా రావుల పాలెం సీఆర్సీ కాటన్ కళాపరిషత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 25వ ఉగాది ఆహ్వాన నాటిక పో టీల్లో భాగంగా రెండోరోజు సోమవారం ప్రద ర్శించిన నాటికలు ప్రేక్షకులను మంత్రముగ్ధు లను చేయడంతో పాటు ఆలోచింపచేశాయి. ముందుగా విశ్వశాంతి కల్చరల్ అసోషియేషన్ హైదరాబాద్ వారి స్వేచ్ఛనాటికను ప్రదర్శిం చారు. దర్శకత్వం బీఎం రెడ్డి, రచన పర మాత్ముని శివరాం వ్యవహరించారు. అనంతరం విజయవాడకు చెందిన మైత్రి కళానిలయం వారి బ్రహ్మస్వరూపం నాటికను ప్రదర్శించారు. దర్శకత్వం టీవీ పురుషోత్తం, రచన స్నిద్ధ వ్యవ హరించారు. తర్వాత మిత్ర క్రియేషన్స్ హైద రాబాద్ వారి ఇది రహదారి కాదు నాటిక ప్రద ర్శన నిర్వహించారు. దర్శకత్వం ఎస్ఎం భాషా, రచన ఆకురాతి భాస్కరచంద్ర వ్యవహరించా రు. నాటకోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన చిన్నారుల నృత్య ప్రదర్శన అలరించింది. వారికి తెలుగురైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ, సీఆర్సీ అధ్యక్షుడు తాడి నాగమోహన్‌రెడ్డి, సినీనటులు గౌతంరాజు, జోగినాయుడు బహుమతులు అందజేశారు.


నృత్య ప్రదర్శన కళాకారులకు బహుమతులు అందజేస్తున్న రామకృష్ణ, నాగమోహన్‌రెడ్డి


హైదరాబాద్ రవీంద్రభారతిలో కిన్నెర ఆర్ట్ థియేటర్స్ వారు నిర్వహించిన శ్రీ విశ్వావసు ఉగాది కార్యక్రమంలో తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ నుంచి గౌరవ పురస్కారం అందుకుంటున్న అనపర్తికి చెందిన ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ తేతలి దశరథరామారెడ్డి

చెల్లెల్ని చంపుతానని బెదిరించిన అన్నపై కేసు

కొవ్వూరు, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): తన వాటా ఇంట్లోకి వెళ్తున్న చెల్లెల్ని అడ్డుకుని చంపుతానని బెదిరించిన అన్నపై కేసు నమో దు చేసినట్టు కొవ్వూరు పట్టణ ఏఎస్‌ఐ జీ.జీ ప్రకాష్ తెలిపారు. పోలీసుల వివరాల ప్రకా రం.. తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు పట్ట ణంలోని క్రిస్టియన్‌పేటకు చెందిన జంగం రమాదేవి తల్లితండ్రులకు రెండు పోర్షన్ల భవనం ఉంది. ఆ ఇంటిలో అవివాహితుడైన సోదరుడు పోలుమాటి బీమారావుకు చెందిన ఒక వాటాను రమాదేవి పేరు మీద రిజిస్ట్రే షన్ చేయించారు. మార్చి 19వ తేదీన తన వాటా ఇంటిలోకి వెళ్తున్న రమాదేవిని అన్న య్య పోలుమాటి రాంబాబు అడ్డగించి దాడి చేశాడు. ఇంట్లోకి వెళ్లాలని చూస్తే చంపుతా నని బెదిరించాడని ఫిర్యాదు చేసింది. కేసు న మోదు చేసినట్టు ఏఎస్‌ఐ ప్రకాష్ తెలిపారు.

మొక్కు తీర్చేందుకు విజయవాడ వెళ్తూ...

రైలు నుంచి జారి పడి వ్యక్తి మృతి


గొల్లప్రోలు రైల్వేస్టేషన్ వద్ద అనిల్‌కుమార్ మృతదేహాన్ని పరిశీలిస్తున్న పోలీసులు



గొల్లప్రోలు, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): కూతు రుకి పుట్టి వెంట్రుకలు తీయించేందుకు విజయ వాడ కనకదుర్గమ్మ గుడికి వెళ్తూ రైలు నుంచి ప్రమాదవశాత్తు జారి పడి వ్యక్తి మరణిం చాడు. విశాఖపట్టణం మర్రిపాలెం ప్రాంతానికి చెందిన అనిల్‌కుమార్ (34) కూతురికి పుట్టి వెంట్రుకలు తీయించేందుకు విజయవాడ వెళ్లేం దుకు విశాఖ నుంచి హైదరాబాదు వెళ్లే వీక్లి సూపర్‌ఫాస్ట్ రైలులో కుటుంబసభ్యులతో కలిసి బయలుదేరాడు. సోమవారం భోజ నం చేసి చేయి కడుక్కునేందుకు వాష్‌బేసిన్ వద్దకు వచ్చాడు. రైలు కుదుపులకు కాకి నాడ జిల్లా గొల్ల ప్రోలు రైల్వేస్టేషన్ వద్దకు వచ్చేసరికి కిందకు జారిపడి మరణించాడు. కూతురి మొక్కు తీర్చుకునేందుకు వెళ్తుండగా అనిల్‌కు మార్ మరణించడంతో కుటుంబసభ్యులు కన్నీ రుమున్నీరుగా విలపిస్తున్నారు. తుని రైల్వే ఎస్ ఐ జి.శ్రీనివాసరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వైనతేయ గోదావరి నదిలో దూకేసిన వృద్ధుడు

తొండవరం సమీపంలో మృతదేహం లభ్యం

అల్లవరం, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): కారు లో వచ్చిన ఓ వృద్ధుడు వైనతేయ గోదావరి న దిలో దూకేయగా మృతదేహాన్ని పోలీసులు గు ర్తించారు. వివరాలిలా ఉన్నాయి. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా మామి డికుదురు మండలం బోడసకుర్రు వైనతేయ బ్రిడ్జి పైనుం చి ఆదివారం రాత్రి 62 ఏళ్ల వ్యక్తి గోదావరిలో దూకి గల్లంతయ్యాడు. షిఫ్ట్ డిజైర్ కారులో వ చ్చిన ఆ వ్యక్తి బ్రిడ్జిపైన కారు వదిలి వైనతేయ గోదావరిలోకి దూకేశాడని స్థానికులు పోలీసుల కు సమాచారం అందించారు. దాంతో ఆ కారు నంబరు ఆధారంగా ఆ వ్యక్తిని పోలీసులు గు ర్తించారు. అమలాపురం పట్టణానికి చెందిన చోడపనీడి వెంకటేశ్వరరావు (62)గా గుర్తించిన పోలీసులు ఆచూకీ కోసం సోమవారం గాలిం పు చర్యలు చేపట్టారు. వెంకటేశ్వరరావు మృత దేహం అంబాజీపేట మండలం తొండవరం స మీపంలో లభ్యమైనట్టు అల్లవరం ఎస్‌ఐ టి.తి రుమలరావు చెప్పారు. అయితే ఆర్థిక పరమైన లావాదేవీల కారణంగానే వెంకటేశ్వరరావు ఆత్మహత్య చేసుకున్నట్టు పోలీసులు భావిస్తు న్నారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పో స్టుమార్టం నిమిత్తం అమలాపురం ఏరియా ఆ సుపత్రికి తరలించినట్టు ఎస్‌ఐ తెలిపారు.

ప్రేమించి పెళ్లి చేసుకుని..

సరిగా ఏలుకోవడంలేదని చంపేశారు!

బావను హత్యచేసిన బావమరిది, మామ మరో ముగ్గురు

తూర్పుగోదావరి జిల్లా నల్లజర్లలో దారుణం


రక్తపు మడుగులో శివ మృతదేహం

నల్లజర్ల, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): ప్రేమ పెళ్లి చేసుకుని సక్రమంగా ఏలుకోవడంలేదని బావను బావమరిది, మామ మరో ముగ్గురు కలిసి అత్యంత పాశవికంగా హత్య చేశారు. తూర్పుగోదావరి జిల్లా నల్లజర్లకు చెందిన పేరం శివ(27) తన ఇంటి పక్కనే ఉన్న రేగుల వెంకటేశు కుమార్తె భానుని నాలుగేళ్ల కిందట ప్రేమ వివాహం చేసుకున్నాడు. వీరికి రెండేళ్ల పాప ఉంది. తరచూ దంపతుల మ ధ్య గొడవలు జరగడం పెద్దల్లో పెట్టి మళ్లీ ఒక్కటి చేయడం జరుగుతుంది. తరచూ మద్యం సేవించి వచ్చి భార్యతో గొడవపడడం చేస్తుండేవాడు. పెళ్ల యినప్పటి నుంచి ఇదే తంతు.. ఇదిలా ఉండగా 3 రోజుల కిందట భార్యభర్తల మధ్య మళ్లీ గొడవ జరగడంతో ఆమె పాపతో పుట్టింటికి వెళ్లిపోయింది. సోమవారం ఉదయం తన భార్యను పంపించాలని శివ అత్తింటికి వెళ్లి కోరగా తాము పంపించమని చెప్పడంతో వెళ్లిపో యాడు. సోమవారం సాయంత్రం శివ మామ రేగుల వెంకన్న, బావమరిది శ్రీరామ్, బంధువులు మంగయ్య, రత్తయ్య, రాజు ఆయిల్ ఫాం గెలలు కోసే రెండు కత్తులు పట్టుకుని శివ ఇంటికి వెళ్లారు. నీ కొడుకు ఎక్కడ అని శివ తల్లి దండ్రులు భారతి, వెంకటేశ్‌లను అడిగారు. పక్క గదిలో భోజనం చేస్తున్నాడని చెప్పడంతో అక్కడికి వెళ్లారు. భోజనం చేస్తున్న శివను వెనక నుంచి పట్టుకుని బావమరిది, మిగిలిన వారు ఒక్కసారిగా కత్తులతో పీక కోసి అత్యంత పాశవికంగా హతమా ర్చారు. రక్తపు మడుగులో కొట్టుకుని శివ అక్కడి కక్కడే మృతిచెందాడు. దీంతో ఒక్కసారిగా భయా నక పరిస్థితులు నెలకొన్నాయి. శివ మృతదేహాన్ని చూసిన తల్లిదండ్రులు కన్నీటిపర్యంతమయ్యారు. స్థానికులు రావడంతో అక్కడ నుంచి దుండగులు పరారయ్యారు. అత్యంత క్రూరంగా శివను హత్య చే యడంతో కాలనీవాసులు భయాందోళన చెందారు. ఆసుపత్రికి తరలించేలోపే శివ కొట్టుకుంటూ ప్రా ణం వదిలాడు. స్థానికుల సమాచారం మేరకు 108 సిబ్బంది వచ్చి పరిశీలించి అప్పటికే శివ మృతి చెందినట్టు చెప్పారు. సమాచారం అందుకున్న సీఐ వై.రాంబాబు సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలిం చారు. నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసు లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీకి ఏర్పాట్లు పూర్తి: కమిషనర్ భావన



కార్పొరేషన్ (కాకినాడ), మార్చి 31 (ఆంధ్రజ్యోతి): నగరంలో మంగళవారం ఉదయం 6.30 గంటల నుంచి పింఛన్ల పంపిణీ ప్రక్రియ ప్రారంభం కానుంది. మార్చి 30, 31 తేదీల్లో ప్రభుత్వ సెలవులు, ఏప్రిల్ 1 బ్యాంకు వార్షిక ముగింపు రోజు అయినందున శనివారం నాడే సంబంధిత బ్యాంక్ శాఖల్లో పెన్షన్ నగదును సచివాలయ సిబ్బంది విత్‌డ్రా చేశారు. నగరంలోని 29,396 పింఛన్‌దారులకు సుమారు రూ.12కోట్ల నగదు వితరణ జరగనుంది. ఈ నెల పెన్షన్ డిస్బర్స్‌మెంట్ మొబైల్ అప్లికేషన్‌లో సీఎం చంద్రబాబు ఆడియో సందేశం (20 సెకన్లు) ప్రవేశపెట్టారు. పెన్షనర్లకు పెన్షన్ పంపిణీ చేస్తున్నప్పుడు పెన్షన్ డిస్బర్స్‌మెంట్ ఫంక్షనరీలు వారికి శుభాకాంక్షలు తెలియజేయాలి. పెన్షనర్ల సంతృప్తి స్థాయిని మెరుగుపరచడానికి, పంపిణీ ప్రక్రియలో పెన్షనర్ల కోసం ఆడియో సందేశం ప్లే చేయాలి. పెన్షన్ పంపిణీ కార్యనిర్వాహకులందరూ పైన పేర్కొన్న సూచనలు పాటించాలని, వారు పూర్తిగా సంతృప్తి చెందేలా పెన్షన్లు పంపిణీ చేయాలని కమిషనర్ సిబ్బందిని ఆదేశించారు. ఇంటి వద్దే పింఛన్లు బట్వాడా చేయాలన్నారు. సమీప ప్రదేశంలో లేదా సచివాలయ వద్ద ఇవ్వరాదన్నారు. చాలా మందికి మొదటి రోజునే పంపిణీ చేయాలని, మిగిలిపోయిన వాటిని మరునాడు ఇవ్వాలని సూచించారు.



ర్యాలీలో పాల్గొన్న క్రైస్తవ సంఘాల నాయకులు

'కుల, మతాలకు అతీతంగా జీవిద్దాం'

కార్పొరేషన్ (కాకినాడ), మార్చి 31 (ఆంధ్రజ్యోతి): పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతికి సంతాపంగా కాకినాడ క్రైస్తవ సమాజం సమన్వయంతో సోమవారం ఉదయం భానుగుడి జంక్షన్ నుంచి కొండయ్యపాలెం ముత్తా గోపాలకృష్ణ వారధి మీదుగా కలెక్టర్ కార్యాలయం వరకు శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బిషప్ రెడ్డి జ్యోతికుమార్, బిషప్ జోసఫ్ బెన్ని, పాస్టర్ దేవిశెట్టి చార్లెస్ మాట్లాడుతూ కుల, మతాలకు అతీతంగా జీవిద్దామని పిలుపునిచ్చారు. ప్రతీకారం వద్దు... ప్రేమతత్వమే ముద్దు అన్నారు. పౌర సంక్షేమ సంఘం అధ్యక్షుడు దూసర్లపూడి రమణరాజు, సీపీఎం నాయకులు పలివెల వీరబాబు, దువ్వా శేషుబాబ్జీ సంఘీభావం ప్రకటించారు. దొమ్మేటి సాగర్, ఆలిండియా క్రిస్టియన్ కౌన్సిల్ నాయకులు రిక్కీ గూటం, దేవిశెట్టి సాల్మన్‌రాజు, జిల్లా నాయకులు, వివిధ ప్రాంతాల పాస్టర్స్ ఫెలోషిప్ నాయకులు, సంఘస్తులు పాల్గొన్నారు.



పిఠాపురంలో ప్రదర్శన నిర్వహిస్తున్న క్రైస్తవులు

క్రైస్తవుల భారీ ర్యాలీ

పిఠాపురం, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): పాస్టర్ పగడాల ప్రవీణ్‌ది ముమ్మాటికి హత్యేనని, ప్రభుత్వం స్పందించి బాధ్యులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ క్రైస్తవులు పట్టణంలో సోమవారం సాయంత్రం భారీ శాంతి ర్యాలీ నిర్వహించారు. ప్రవీణ్‌మృతి విషయంలో రకరకాల వదంతులను ప్రచారంలోకి తీసుకువచ్చి కేసును తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రవీణ్ హత్యపై ప్రభుత్వం తక్షణం స్పందించాలని డిమాండ్ చేస్తూ క్రైస్తవ సంఘాలు 'చలో పిఠాపురానికి పిలుపునివ్వడంతో భారీగా క్రైస్తవులు తరలివచ్చారు. పట్టణ ప్రధాన రహదారుల మీదుగా ప్రదర్శన నిర్వహించి పలు చోట్ల బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. అనంతరం తహసీల్దారు కార్యాలయం వద్ద ధర్నా జరిపారు. ప్రవీణ్ హత్య ఘటనపై న్యాయ విచారణ చేయాలని డిమాండ్ చేశారు. ప్రవీణ్ ఆత్మకు శాంతి చేకూరాలని పాస్టర్లు ప్రార్థనలు నిర్వహించారు. ర్యాలీలో గొల్లప్రోలు, పిఠాపురం, కొత్తపల్లి మండలాలు, పట్టణాల పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్, జేఈడబ్ల్యూఏ, గిడియన్స్ ఇంటర్నేషనల్ సభ్యులు పాల్గొన్నారు.



ఉగాది పురస్కారాలు అందుకున్న ప్రముఖులు

ఆర్యవైశ్య సంఘం ఉగాది సంబరాలు

పెద్దాపురం, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): స్థానిక ఆర్యవైశ్య సేవా సంఘ భవనంలో సోమవారం ఉగాది సంబరాలు నిర్వహించారు. మన ఇల్లు వ్యవస్థాపకుడు అల్లవరపు వీరవెంకటసత్యనారాయణ, మన పెద్దాపురం ఫేస్ బుక్ గ్రూప్ అడ్మిన్ నరేష్ పెద్దిరెడ్డి, మిషన్ అన్నపూర్ణ సహాయ నిధి వ్యవస్థాపకుడు దేవత రాజేష్‌కుమార్, సాయి సేవ గ్రూప్ సభ్యుడు అద్దేపల్లి సీతారాంలకు ఉగాది పురస్కారాలను శ్రీలలిత ఇండస్ట్రీస్ అధినేత మట్టే శ్రీనివాస్‌బాబు, మట్టే ప్రసాద్‌బాబు అందజేశారు. ఆర్య వైశ్య సేవా సంఘం అధ్యక్షుడు, కార్యదర్శి, కోశాధికారి, గ్రంధి రాజేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కంకటాల, సామ్రాజ్య జ్యూవెలర్స్ లక్కీ షాపింగ్‌మాల్, సౌత్ ఇండియా షాపింగ్‌మాల్ సంస్థలు రూ.లక్ష విలువైన బహుమతులు ప్రదానం చేశాయి.

జగన్నాథపురంలో ఉచిత వైద్య శిబిరం



ఉచిత వైద్య శిబిరాన్ని సందర్శిస్తున్న ఎమ్మెల్సీ పద్మశ్రీ

కాకినాడ సిటీ, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): జగన్నాథపురంలోని కోటిస్తంభం పేట ధనమ్మ తల్లి ఆలయం వద్ద జనసేన ఉమ్మడి జిల్లా సంయుక్త కార్యదర్శి బడే వెంకట కృష్ణ ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ చైర్మన్ తోట సుధీర్ ప్రారంభించారు. అమృత, ఆహో బిల్, అంజు ఆసుపత్రుల వైద్యులు సాధారణ వ్యాధులు, కంటి పరీక్షలు జరిపి ఉచితంగా మందులు అందజేశారు. సూపర్‌బజార్ చైర్మన్ గ్రెసంగి ఆదినారా యణ, టీడీపీ నాయకులు వనమాడి ఉమాశంకర్, గుత్తుల రమణ, జనసేన నాయకులు సంగిశెట్టి అశోక్, దుగ్గన బాబ్జీ, తలాటం సత్య, ఆకుల శ్రీనివాస్, అట్ల సత్యనారాయణ, మల్లిపూడి శివాజీ, బండి సుజాత, చోడిశెట్టి సత్యవతి, దారపు శిరీష తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌బీ కొత్తూరులో అగ్నిప్రమాదం

పెద్దాపురం, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆర్‌బీ కొత్తూరు గ్రామానికి చెందిన ఈపి సింహాద్రి, ఈపి శ్రీను పూరి గుడిసెలు అగ్నిప్రమాదంలో దగ్ధమయ్యాయి. విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ కారణంగా పక్కన ఉన్న గడ్డివాము నుంచి ఒక్కసారిగా మంట లు చెలరేగి ఈ ప్రమాదం సంభవించింది. స్థానికుల సమాచారంతో పెద్దాపురం అగ్ని మాపక శాఖ అధికారి శ్రీహరి సిబ్బందితో చేరుకుని మంటలను అదుపు చేశారు. సుమారు రూ.1.50 లక్షల ఆస్తి నష్టం సంభవించిందని తెలిపారు.



పిఠాపురంలో ముస్లింలకు శుభాకాంక్షలు చెప్తున్న మాజీ ఎమ్మెల్యే వర్మ



పెద్దాపురంలో రంజాన్ విశిష్టతను వివరిస్తున్న మత గురువు

ఆత్మీయ, అనురాగాలతో రంజాన్

కాకినాడ సిటీ, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): ముస్లింలందరికీ మంచి జరగాలని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు ఆకాంక్షించారు. నగరంలోని ఈద్గా మైదానంలో జరిగిన రంజాన్ ప్రత్యేక ప్రార్థనలకు ఆయన హాజరై శుభాకాంక్షలు తెలిపారు. మత గురువు, ఎమ్మెల్యే ఒకరినొకరు అలింగనం చేసుకున్నారు. జామియా మసీదు ఇమామ్ అబ్దుల్ రజాక్ రిజ్వీ ప్రార్థనలు నిర్వహించారు. మత గురువు రజాక్ రిజ్విని నూరానీ కమిటీ సభ్యులు రెహ్మాన్ ఖాన్, లతీఫ్‌ఖాన్ సత్కరించారు. టీడీపీ నగర అధ్యక్షుడు మల్లిపూడి వీరు, జామియా మసీదు అధ్యక్షుడు ఎస్.ఇజాజుద్దీన్, ప్రముఖ న్యాయవాదులు ఎస్‌కే మొహిద్దీన్, జవహర్ ఆలీ, టీడీపీ మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎస్‌కే రహీమ్, మైనారిటీ నాయకులు ఎంఏ తాజుద్దీన్, ఎండీ అన్సర్, సయ్యద్, ఖాన్ పాల్గొన్నారు.

పెద్దాపురం (ఆంధ్రజ్యోతి): పట్టణానికి చెందిన ముస్లింలు కట్టమూరు పుంతలో ఉన్న ఈద్గా మెట్టపై ఆత్మీయ, అనురాగాల మధ్య రంజాన్ వేడుకలు జరుపుకున్నారు. జామియా మసీదు ఇమాం మౌలానా షరీఫుల్ రహీమ్ రిజ్వి సాహెబ్ ఆధ్వర్యంలో ఈదుల్ ఫితర్ నమాజ్ ఆచరించారు. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాజా సూరిబాబురాజు హాజరై వారికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అబ్దుల్ గఫార్ ఖాన్, సయ్యద్ ఖాదర్, ఆషిక్ అలీ, లాయక్ అలీ, మక్బూల్ జానీ, నవాజ్ జానీ, ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

పిఠాపురం (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని కత్తులగూడెం, పక్షులమర్రిచెట్టు సెంటర్, గాంధీ బొమ్మ సెంటర్, మెయిన్‌రోడ్డు, కాకినాడ రోడ్డు ప్రాంతాల్లోని మసీదుల్లో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పరస్పరం అలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. చిన్నారులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ మసీదుల వద్దకు వెళ్లి ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపి స్వీట్లు పంచారు.

గొల్లప్రోలు (ఆంధ్రజ్యోతి): పట్టణం, మండలంలోని గ్రామాల్లో రంజాన్ ప్రార్థనలు జరిగాయి. గొల్లప్రోలు నూర్‌బాషా మసీదులో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. చిన్నారులు, ముస్లింలు పరస్పరం అలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

సామర్లకోట (ఆంధ్రజ్యోతి): పట్టణంలో జరిగిన సామూహిక ప్రార్థనల్లో పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, కౌడా చైర్మన్ తుమ్మల రామస్వామి(బాబు) పాల్గొన్నారు. ముస్లింలను అలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, మత గురువులు, అధిక సంఖ్యలో ముస్లింలు పాల్గొన్నారు.

దంచికొడుతున్న ఎండలు... ఆవిరవుతున్న నీటిమట్టం



వాకతిప్పలో రక్షిత మంచినీటి రిజర్వాయరు, ప్రస్తుత నీటిమట్టం



కొత్తపల్లి, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): మార్చి నెల మొదటివారంలోనే ఎండలు దంచికొడుతున్నాయి. ఎండ తీవ్రత రోజురోజుకీ పెరుగుతోంది. దీంతో మండలంలోని మారుమూల గ్రామాలకు తాగునీరందించే వాకతిప్పలోని నాగులాపల్లి సమగ్ర గ్రామీణాభివృద్ధి రక్షిత మంచినీటి పథకం రిజర్వాయర్లో నీటిమట్టం తగ్గుతోంది. ప్రస్తుతం పిఠాపురం బ్రాంచి కెనాల్ (పీబీసీ)కింద ఉన్న ఆయకట్టులో దాళ్వా పంటలు ఆఖరి దశకు చేరుకుంటున్నాయి. నవఖండ్రవాడ నుంచి వాకతిప్పలోని రిజర్వాయర్‌కు పీబీసీ నుంచి నీరు పంపింగ్ చేస్తూ నీటిమట్టం పెంచేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టారు. ప్రస్తుతం వాకతిప్ప మంచిటి పథకం ద్వారా తాగునీటి సరఫరా పూర్తిస్థాయిలో జరగకపోవడంతో జలజీవన్ మిషన్ (జేజేఎం)లో ఇంటింటికీ కుళాయిలు ఏర్పాటు చేశారు. గ్రామాల్లో వాటర్ ట్యాంకులను అదనంగా నిర్మించారు. ప్రస్తుతం ఉన్న రిజర్వాయర్ నుంచి గ్రామాలకు సరఫరా జరిగే తాగునీరు ఇప్పటికే పూర్తిస్థాయిలో సరఫరా కాకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం రిజర్వాయర్లో మూడున్నర మీటర్ల నీరు స్టోరేజ్ ఉంది. కనీసం నాలుగున్నర మీటర్ల నీరు నిల్వ చేయగలిగితేనే మండలంలోని అన్ని గ్రామాలకు జూన్ నెలాఖరు వరకు తాగునీరు సరఫరా చేసేందుకు వీలుంటుంది. ఈనెలాఖరు నాటికి దాళ్వా కోతలు జరిగే సమయానికి పీబీసీ ద్వారా విడుదలయ్యే సాగునీటి సరఫరా నిలిచిపోతుంది. దాళ్వా కోతలకు ముందే రిజర్వాయర్లో నీటిమట్టం పెంచి వేసవిలో తాగునీటికి ఇబ్బంది తలెత్తకుండా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

24న డిప్యూటీ సీఎం ఇంటి వద్ద సామూహిక రాయబారం



సమావేశంలో మాట్లాడుతున్న నరసింహరావు

పిఠాపురం, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా కలెక్టర్ కార్యాలయాలు, మంత్రుల ఇళ్ల వద్ద సామూహిక రాయబార కార్యక్రమాన్ని ఏప్రిల్ 24న నిర్వహిస్తున్నట్టు ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్వీ నరసింహరావు తెలిపారు. ఏపీ బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ కాకినాడ జిల్లా సమావేశం సోమవారం సాయంత్రం పిఠాపురం బైపాస్ రోడ్డులోని సంఘ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందోళనలో భాగంగా చేబ్రోలులోని డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ నివాసం వద్ద నిర్వహించే రాయబార కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సంక్షేమ బోర్డును పునరుద్ధరిస్తామని, మళ్లించిన రూ.2,450 కోట్లను బోర్డుకు తిరిగి జమచేయాలని, కార్మికుల సంక్షేమ పథకాల బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో యూనియన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నిట్ల శ్రీను, రొంగల ఈశ్వరరావు, జి.సత్తిబాబు, కరణం విశ్వనాథం, కుంచే చిన్నా, డేగల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



కరపత్రం ఆవిష్కరిస్తున్న దృశ్యం

'ఊరి బడి కోసం పోరు బాట' కరపత్రం ఆవిష్కరణ

కాకినాడ సిటీ, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో మీ పిల్లలను చేర్పించండి.. వారి బంగారు భవితకు బాటలు వేయండి.. నినాదంతో రూపొందించిన 'ఊరి బడి కోసం పోరు బాట' కరపత్రాన్ని యూటీఎఫ్ కుటుంబ సంక్షేమ పథకం జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు ఐ.ప్రసాదరావు ఆవిష్కరించారు. కచేరీపేటలోని యూటీఎఫ్ హోమ్‌లో జిల్లా అధ్యక్షుడు సీహెచ్ సూరిబాబు అధ్యక్షతన సోమవారం జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ప్రసాదరావు మాట్లాడుతూ మన విద్యా రంగాన్ని మనమే కాపాడుకోవాలన్నారు. ఉన్న పోస్టులను కాపాడుకోవడానికి, కొత్తగా వచ్చే డీఎస్సీ ద్వారా మరిన్ని పోస్టుల భర్తీకి ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్ చాలా కీలక మన్నారు. ప్రాథమిక పాఠశాలల్లో ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉన్నత పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియంతో పాటు తెలుగు మీడియం కొనసాగించాలని డిమాండ్ చేశారు. యూటీఎఫ్, జేవీవీ ఆధ్వర్యంలో జగ్గంపేట యూటీఎఫ్ హోమ్‌లో ఏప్రిల్ 3 నుంచి 29 వరకు నిర్వహించే ఉచిత పాలిసెట్ కరపత్రాన్ని ఆవిష్కరించారు. జిల్లా గౌరవాధ్యక్షుడు ఎంవీకేవీవీ సాయిరాం, ప్రధాన కార్యదర్శి నగేష్, కార్యదర్శి పీవీవీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



ఎల్విన్‌పేటలో విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే పంతం నానాజీ

ఘనంగా సీతారామలక్ష్మణుల విగ్రహ ప్రతిష్ఠ

సర్పవరం జంక్షన్, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): కాకినాడ రూరల్ మండలం నేమాం శివారు ఎల్విన్‌పేట, కొవ్వాడ గ్రామాల్లో సీతారామలక్ష్మణుల విగ్రహ ప్రతిష్ఠను సోమవారం ఘనంగా నిర్వహించారు. కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, ఎంపీపీ నందిపాటి అనంతలక్ష్మి ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. పండితుల ఆధ్వర్యంలో ఉత్సవమూర్తులను ఊరేగింపుగా తీసుకువచ్చిన అనంతరం ప్రత్యేక పూజలు జరపగా రామాలయంలో విగ్రహాలను ఎమ్మెల్యే నానాజీ సమక్షంలో ప్రతిష్ఠించారు. కార్యక్రమంలో దాసరి శివ, పోసిన రాము, కరెడ్ల గోవిందు, శిరంగు శ్రీనివాసరావు, జీని శ్రీనివాస్, మాదారపు తాతాజీ, పుల్ల శ్రీరాములు, గోపు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

మల్లాంలో 9 నుంచి జాతీయ స్థాయి వాలీబాల్ టోర్నీ

పిఠాపురం రూరల్, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): పిఠాపురం మండలం మల్లాం గ్రామంలో ఏప్రిల్ 9, 10, 11 తేదీల్లో జాతీయ స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్టు అంబేడ్కర్ యువజన సంఘం యూత్ సభ్యులు తెలిపారు. పాల్గొనదలచిన వారు ముందుగానే టీమ్ వివరాలను 96765 75527, 75696 62377లకు ఫోన్ చేసి నమోదు చేసుకోవాలని సూచించారు. అంబేడ్కర్ జయంత్యుత్సవాల్లో భాగంగా నిర్వహించే పోటీల్లో విజేతలకు నగదు పురస్కారాలు అందజేస్తామని తెలిపారు.



ప్రత్యేక అలంకారంలో వేగులమ్మ అమ్మవారు

దుర్గాడలో వేగులమ్మకు ప్రత్యేక పూజలు

గొల్లప్రోలు రూరల్, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): గొల్లప్రోలు మండలం దుర్గాడ గ్రామ దేవత వేగులమ్మ నవమ వార్షికోత్సవాన్ని సోమవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అర్చకులు చెరుకూరి వీరబాబు, దత్తు, స్మార్త విద్యార్థులు అమ్మవారికి పంచామృతాభిషేకం జరిపి పుష్పాలతో విశేష అలంకారం చేశారు. లలితా సహస్రనామాలతో కుంకుమార్చన జరిపించారు.



పందిరి రాట ముహూర్తం చేస్తున్న దృశ్యం

శ్రీరామనవమికి పందిరి రాట ముహూర్తం

పిఠాపురం, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పుల్లయ్యకాలువ వీధి శాలిపేటలో వేంచేసియున్న కోదండ రామాలయంలో ఏప్రిల్ 6 నుంచి జరిగే శ్రీరామనవమి వేడుకల ఏర్పాట్లకు సోమవారం పందిరిరాట ముహూర్తం చేశారు. మహిళలు పసుపుకొట్టారు. 6న కల్యాణం, పల్లకీ సేవ, 8వ తేదీ రాత్రి శ్రీపుష్పయాగం జరుగుతాయని ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. ఆలయ నిర్వాహకుడు నల్లా శ్రీను, భక్త బృందం సభ్యులు లోవరాజు, సత్యనారాయణ, త్రిమూర్తులు, అప్పారావు, విజయజనార్దనాచార్యులు తదితరులు పాల్గొన్నారు.



ఆదియోగి విగ్రహాన్ని దర్శిస్తున్న చినరాజప్ప

ఆదియోగికి ఎమ్మెల్యే చినరాజప్ప పూజలు

సామర్లకోట, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని గోదావరి పుష్కరిణి వద్ద నూతనంగా ఏర్పాటుచేసిన ఆదియోగి విగ్రహాన్ని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప సోమవారం దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ ఆరామం నిత్య పూజలతో దివ్య క్షేత్రంగా వెలుగొందాలని ఆయన ఆకాంక్షించారు.



చెందుర్తిలో పర్యటిస్తున్న ఏఎస్పీ పాటిల్

చెందుర్తి, దుర్గాడల్లో ఏఎస్పీ పర్యటన

గొల్లప్రోలు రూరల్, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): గొల్లప్రోలు మండలం చెందుర్తి, దుర్గాడ గ్రామాల్లో సోమవారం రాత్రి కాకినాడ ఏఎస్పీ దేవరాజ్ మనీష్ పాటిల్ పర్యటించారు. చెందుర్తిలో నూకాలమ్మ, దుర్గాడలో భావనరుషి జాతర మహోత్సవాల సందర్భంగా నిర్వహించే కార్యక్రమాలను ఆయన పరిశీలించారు. అశ్లీల నృత్యాలు, డ్యాన్స్‌లు చేసినా, అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించినా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సంప్రదాయరీతిలో ఉత్సవాలు జరుపుకోవాలని సూచించారు. ఏఎస్పీ వెంట పిఠాపురం సీఐ శ్రీనివాస్, గొల్లప్రోలు ఎస్ఐ రామకృష్ణ వున్నారు.

గోటి తలంబ్రాలకు హారతులు, పూజలు

కిర్లంపూడి, మార్చి 31(ఆంధ్రజ్యోతి): మండలంలోని జగపతినగరం పెద్ద రామాలయం వద్ద మద్దాల విష్ణు ఆధ్వర్యంలో గ్రామస్థులు గోటి తలంబ్రాలకు సోమవారం హారతి పట్టారు. ఈ తలంబ్రాలను భద్రాచలం, ఒంటిమిట్ట, గొల్లలమామిడాడ, అన్నవరం పలు రామాలయాలకు పంపించనున్నారు. వీటితో చుట్టుపక్కల రామాలయాల్లో నిర్వహించే సీతారాముల కల్యాణోత్సవాల్లో తలంబ్రాలుగా వీటిని ఉపయోగిస్తారు.

జగ్గంపేట

• జగ్గంపేట • తుని • ప్రత్తిపాడు

రేపటి నుంచి భక్తిజ్ఞాన వేదాంత మహాసభలు

ఏలేశ్వరం, మార్చి31(ఆంధ్రజ్యోతి): సిరిపురంలో చిద్గనానంద గీతాశ్రమంలో బుధవారం నుంచి 51వ భక్తిజ్ఞాన వేదాంత మహాసభలు జరుగుతాయని ఆశ్రమ కమిటీ తెలిపింది.

రంపచోడవరం

• రంపచోడవరం • మారేడుమిల్లి • దేవీపట్నం • రాజవొమ్మంగి • అడ్డతీగల • గంగవరం • వై రామవరం • చింతూరు • కూనవరం • వీఆర్ పురం • ఎటపాక

మోతుగూడెం జమీ మసీదులో రంజాన్ వేడుకలు



జామియా మసీదులో రంజాన్ శుభాకాంక్షలు చెప్పుకుంటున్న ముస్లింలు

మోతుగూడెం, మార్చి31 (ఆంధ్రజ్యోతి): చింతూరు మండలం మోతుగూడెం జామియా మసీదులో సోమవారం రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మసీదు గురు వజీర్ ఆధ్వర్యంలో ప్రార్థనలు జరిగాయి. అనంతరం ముస్లింలు నిరుపేదలకు ఖర్జూరం, నగదు పంచిపెట్టారు. మసీదు గురు మాట్లాడుతూ ముస్లిం సోదర సోదరీమణులకు పవిత్ర రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మోతుగూడెం జమీ మసీదు కమిటీ సభ్యులు మదర్‌రామ్ తుల్లా షరీఫ్ ఖాన్ రంజాన్ పాల్గొన్నారు.

డొంకరాయి, మోతుగూడెంలో భారీ వర్షం



రహదారికి అడ్డంగా కూలిపోయిన చెట్లు

మోతుగూడెం, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): వై.రామవరం మండలం బొడ్డగండి పంచాయతీ డొంకరాయి, మోతుగూడెంలో సోమవారం మధ్యాహ్నం ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. అనంతరం గాలిదుమ్ముతో భారీ వర్షం కురిసింది. భారీ వర్షానికి చింతూరు వెళ్లే మార్గమధ్యలో తూలుగొండ వద్ద చెట్లు కూలి రహదారికి అడ్డంగా పడిపోయాయి. దీంతో వాహనాలకు రాకపోకలకు అంతరాయం కలిగింది.

గండిపోశమ్మ అమ్మవారి ఉత్సవాలు ప్రారంభం

దేవీపట్నం, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): ప్రసిద్ధి పుణ్యక్షేత్రం మాతృశ్రీ గండిపోశమ్మ అమ్మవారి ఉత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. గోదావరి నదీ ఒడ్డున ఆనుకుని ఉన్న అమ్మవారి ఉత్సవాలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో 5 రోజుల పాటు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్టు ఆలయ అధికారులు లక్ష్మీకుమార్ తెలిపారు. సోమవారం నుంచి శుక్రవారం వరకు ఉత్సవాలు జరుగుతాయన్నారు. అన్నదానం, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. అమ్మవారికి ఉదయం నుంచి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, కుంకుమార్చనలు, గరగల నృత్యాలు నిర్వహించనున్నారు. ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మైదాన ప్రాంతాల నుంచి భక్తులు ఆలయానికి వచ్చి మొక్కులు తీర్చుకున్నారు. భారీ అన్నదానం జరిగింది.



ఆలయంలో గరగలతో నృత్యాలు చేస్తున్న దృశ్యం

నేటి నుంచి కుమారస్వామి ఉత్సవాలు

మోతుగూడెం, మార్చి 31 (ఆంధ్ర జ్యోతి): వై.రామవరం మండలం బొడ్డగండి పంచాయతీ డొంకరాయిలో మంగళవారం నుంచి కుమారస్వామి 56వ వార్షిక రథోత్సవం ప్రారంభం కానుంది. ఉద యం 9.05లకు ధ్వజారోహణంతో ప్రారంభమవుతుంది. స్వామి దీక్ష స్వీకరించిన భక్తులకు నిత్యాన్నదానం ఉంటుంది. ఉత్సవాలు ఈనెల 11 వరకు జరుగుతాయి. 11న ఉద యం 7గంటలకు కోదండ రామాయంం వద్ద నుంచి మేళతాళాలతో పుణ్యదంపతులతో స్వామిని తీసుకువస్తారు. ఉదయం 9 గంట లకు నదీ తీరం నుంచి స్వామి వారికి విశేష పూజలు చేస్తారు. భక్తులు శూలాలు గుచ్చుకుని రథాన్ని లాగి ఊరేగింపు ప్రారంభిస్తారు. 12న ఉదయం 8గంటలకు స్వామిని పల్లకీలో ఊరేగిస్తారు. అనంతరం ధ్వజారోహణ, అన్నదానం జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు.

సీఐటీయు నాయకుడికి పరామర్శ



రామరాజును పరామర్శిస్తున్న దృశ్యం

రాజవొమ్మంగి, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): ఇటీవల సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు పుట్టా రామరాజు ప్రమాదంలో గాయపడ్డారు. సోమవారం ఆయన్ను సీఐటీయూ, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు పరామర్శించారు. నాయకులు కె.శాంతి రాజు, కె.వెంకటలక్ష్మి, మంగ, రమణి తదితరులు ఉన్నారు.

'క్రైస్తవులపై దాడులు నిలువరించాలి'



చింతూరులో ర్యాలీ చేస్తున్న చింతూరు డివిజను స్థాయి పాస్టర్లు

చింతూరు, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): క్రైస్తవులపై దాడులు నిలువరించాలని చింతూరులో సోమవారం క్రైస్తవులు ర్యాలీ చేశారు. ప్రవీణ్ మృతికి గల కారణాలను వెలికితీయాలని వారు డిమాండ్ చేశారు. రత్నాపురం నుంచి చింతూరు వరకు ర్యాలీ చేయడంతో పాటు చింతూరులో మానవహారం చేశారు. కార్యక్రమంలో చింతూరు డివిజన్‌లోని క్రైస్తవ సంఘాలు, ప్రతినిధులు పాల్గొన్నాయి.

రంజాన్ వేడుకలు



వీఆర్‌పురంలోని మసీదులో ప్రార్థనలు

విఆర్‌పురం, మార్చి 31 (ఆంధ్రజ్యోతి) మండలంలో రంజాన్ వేడుకలు నిర్వహించారు. మసీదుల్లో సోమవారం ఉదయం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. స్నేహితులను అలింగనం చేసుకుని సేమియా పాయిసాన్ని పంచిపెట్టారు. మసీద్ గురువు, ముస్లీమ్ పెద్దలు సర్వరాజు, రహీమ్, అనీఫ్, జావిద్, షరీఫ్, హారిప్ పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ తీరును వ్యతిరేకిస్తూ ఏఐకేఎంఎస్ ఆందోళన



రంపచోడవరంలో ట్రంప్ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న ఏఐకెఎమ్ఎస్ నాయకులు

రంపచోడవరం, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): భారత వ్యవసాయ వ్యవస్థను కార్పొరేట్ శక్తులకు అప్పగించే కేంద్రప్రభుత్వ తీరును వ్యతిరేకిస్తూ ఏఐకెఎమ్ఎస్ నాయకులు సోమవారం రంపచోడవరంలో ఆందోళన చేపట్టారు. భారత దేశం వ్యవసాయ రంగంలో ప్రపంచ ఖ్యాతిని గాంచిందని, రైతుల సంక్షేమాన్ని విస్మరించి పూర్తిగా వ్యవసాయ వ్యవస్థను కార్పొరేట్ సంస్థల చేతుల్లో పెట్టే కుట్ర కేంద్రం చేస్తోందని ఆరోపించారు. స్థానిక అంబేడ్కర్ సెంటర్లో అమెరికన్ సామ్రాజ్యవాద జెండాను, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. నాయకులు కుంజా దూలయ్య, పల్లాల లచ్చిరెడ్డి, పల్లాల అనసూయ, పి.ధర్మారెడ్డి, విండెల రామారావు, కత్తుల బాలురెడ్డి, ఐ.రమణ పాల్గొన్నారు.

రంపచోడవరంలో పాస్టర్ ప్రవీణ్ సంతాప సభ



సంతాప సభ నిర్వహిస్తున్న దృశ్యం

రంపచోడవరం, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): పాస్టర్ ప్రవీణ్ సంతాప సభను రంపచోడవరం అంబేద్కర్ సెంటర్లో సోమవారం క్రైస్తవ సంఘాలు నిర్వహించాయి. ఆయన మరణం క్రైస్తవ జాతికి తీరని లోటని పలువురు క్రైస్తవ పెద్దలు పేర్కొన్నారు. అంతకు ముందు క్రైస్తవులు ర్యాలీగా అక్కడకు చేరుకుని ప్రవీణ్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఆయన మరణం వెనుక ఉన్న మిస్టరీని ఛేదించాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో రెవ.సంతోష్ కుమార్, జోషపాల్, చంద్రపాల్, ఎర్నెస్ట్‌బాబు, ప్రభుదాస్, మోజెస్ తదితరులు పాల్గొన్నారు.



ప్రత్తిపాడులో సరుకులు అందజేస్తున్న కోట శ్రీను

ప్రత్తిపాడు, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): ప్రత్తిపాడు మండలంలో సోమవారం రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పీసీసీ సభ్యుడు ధర్నాల కోట శ్రీను పేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీను మాట్లాడుతూ సర్వమాన సమానత్వానికి, కరుణకు, దాతృత్వానిక ప్రతీక రంజాన్ పండుగ అని అన్నారు. ముస్లింలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ధర్మవరం, టి.రాయవరం, ఉత్తరకంచి, ఒమ్మంగి, ప్రత్తిపాడు మసీదుల్లో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు



ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలో పాల్గొన్న సీఐ వైఆర్‌కే శ్రీనివాస్

రౌతులపూడి: భక్తిశ్రద్ధలతో ముస్లింలు రంజాన్‌ను నిర్వహించుకున్నారు. రౌతులపూడిలో మదీనా మసీద్‌లో ప్రార్థనలు చేశారు. అలింగనాలు చేసుకుని శుభాకాంక్షలు చెప్పుకున్నారు. అధిక సంఖ్యలో ముస్లింలు పాల్గొన్నారు.

ఏలేశ్వరం: పట్టణంలో రంజాన్ పండుగను ముస్లింలు సోమవారం అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. స్థానిక మసీదులో పవిత్ర మాసం ముగింపు సందర్భంగా జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో అధిక సంఖ్యలో ముస్లింలు పాల్గొన్నారు. ఉదయాన్నే మసీదుకు వెళ్లిన ముస్లింలు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. షేక్ దాదాసాహెబ్, అంజుమన్ జామియా, రబ్బాని, ముస్లిం సోదరులు, తదితరులు పాల్గొన్నారు.

తొండంగి: ముస్లింలు రంజాన్ పండగను సోమవారం భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. బెండపూడి, ఒంటిమామిడి, కొమ్మనాపల్లి తదితర గ్రామాల్లోని మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మత గురువులు రంజాన్ ప్రాముఖ్యతను వివరించారు. నూతన వస్త్రాలు ధరించి పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పేదలకు దాన ధర్మాలు జరిపారు. ప్రత్యేక వంటకాలతో విందారగించారు.

జగ్గంపేట: జగ్గంపేటలో రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో ముస్లింలు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో సీఐ వైఆర్‌కే శ్రీనివాస్, గఫూర్, మసీదు కమిటీ సభ్యులు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఒకరికొకరు ఆలింగనాలు చేసుకున్నారు.

తాగునీటి సమస్య పరిష్కరిస్తాం



లింగంపర్తిలో భూమిపూజ చేస్తున్న ఎంపీపీ బుజ్జి, తదితరులు

ఏలేశ్వరం, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి సూచించారు. సోమవారం లింగంపర్తి గ్రామంలో జల్‌జీవన్ మిషన్ నిధులతో మంచి నీటి ట్యాంకు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. జ్యోతుల పెదబాబు, సుబ్బరాజు, చిక్కాల లక్ష్మణరావు, నూకతాటి ఈశ్వరుడు తదితరులు పాల్గొన్నార

పాలీసెట్‌కు ఉచిత శిక్షణ

ప్రత్తిపాడు, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): యూటీఎఫ్, ఎస్ఎఫ్ఐ, ఏబీవీపీ ఆధ్వర్యంలో జగ్గంపేట యూటీఎఫ్ హోం వద్ద ఏప్రిల్ 3నుంచి 29వ తేదీ వరకు నిర్వహించే పాలీసెట్‌ను ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని యూటీఎఫ్ కుటుంబ సంక్షేమ పథకం అసోసియేట్ అధ్యక్షుడు ఐ.ప్రసాదరావు కోరారు. ప్రత్తిపాడులో ఆయన సోమవారం పాలీసెట్ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మధ్యాహ్నం 1 నుంచి సాయంత్రం 5గంటల వరకు పాలిటెక్నిక్ ఎంట్రన్స్ పరీక్షకు ఉచిత కోచింగ్ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. పదోతరగతి పరీక్షలు పూర్తి చేసిన విద్యార్థులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఉచిత స్టడీ మెటీరియల్, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో రోజు వారీ ప్రాక్టీస్ పరీక్షలు నిర్వహించనున్నట్టు తెలిపారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు 98663 02442లో సంప్రదించాలన్నారు.

చెత్త తొలగింది.... సంపదకు మార్గం సుగమం అయ్యింది

● ఆంధ్రజ్యోతి కథనానికి స్పందన



కత్తిపూడిలో చెత్తను తొలగిస్తున్న దృశ్యం

శంఖవరం, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): కత్తిపూడి జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న చెత్తనుంచి సంపదకేంద్రం వద్ద వేసిన చెత్తను అధికారులు సోమవారం తొలగించారు. సోమవారం చెత్తే నిజం... సంపద అబద్ధం అనే కథనానికి అధికారుల నుంచి స్పందన లభించింది. వెంటనే చెత్తను తొలగించి కేంద్రాన్ని వినియోగంలోకి తీసుకురావాలని ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు వచ్చినట్టు పంచాయితీ విస్తరణాధికారి చక్రవర్తి తెలిపారు. జేసీబీతో రహదారిపై చెత్తను పూర్తిగా తొలగించి బోర్డును ఏర్పాటు చేశారు. ఈ వారం నుంచి కేంద్రాన్ని పూర్తిగా వినియోగంలోకి తీసుకొస్తామని, గ్రామంలో చెత్త నుంచి సంపద కేంద్రానికి దారి అంటూ బోర్డులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

రైతులకు బహుమతులు అందజేత



కత్తిపూడిలో రైతులకు బహుమతులు అందిస్తున్న దృశ్యం

శంఖవరం, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): ఉగాది సందర్భంగా కత్తిపూడిలో లక్కీడ్రా ద్వారా గెలుపొందిన రైతులకు బహుమతులు అందజేశారు. కత్తిపూడి తులసీ సీడ్స్ దుకాణం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వివిధ పురుగుల మందుల కంపెనీ సిబ్బంది పాల్గొని రైతుల సందేహాలను నివృత్తి చేశారు. సత్తిబాబు, బుజ్జి బహుమతులను రైతులకు అందజేశారు.

బెల్లపు ఊట ధ్వంసం

తొండంగి, మార్చి 31(ఆంధ్రజ్యోతి): నవోదయం-2.0లో భాగంగా ఈఎస్‌టీఎఫ్ సీఐ వెంకటలక్ష్మి కాకినాడ నార్త్ స్టేషన్ సిబ్బంది, తుని ఎక్సైజ్ సిబ్బంది సంయుక్తంగా దాడులు నిర్వహించారు. సోమవారం వారంతా పెరుమాళ్ళపురం పరిసర తోటల్లో దాడి జరిపి 14 వందల లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశారు. పది లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నారు. తుని ఎస్‌హెచ్‌వో శాస్త్రి ఉన్నారు.

భక్తులతో కిక్కిరిసిన సత్యదేవుడి సన్నిధి



సత్యదేవుడి దర్శనానంతరం మంత్రి నారాయణ, ఎమ్మెల్యే గంటా శ్రీనివాస్

అన్నవరం, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): రత్నగిరివాసుడైన సత్యదేవుడి సన్నిధి సోమవారం సెలవుదినం కావడంతో భక్తులతో కిక్కిరిసింది. స్వామివారి ప్రత్యేక దర్శనానికి గంట సమయం, ఉచిత దర్శనానికి రెండుగంటల సమయం భక్తులు వేచియుండాల్సి వచ్చింది. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ ఈవో వీర్ల సుబ్బారావు ఏర్పాట్లు చేశారు. వివిధ విభాగాల ద్వారా సుమారు రూ.40 లక్షలు ఆదాయం లభించగా సత్యదేవ ఉచిత నిత్యాన్నదాన పథకం ద్వారా 4 వేల మందికి అన్నప్రసాదాన్ని అందజేశారు.

● మంత్రి నారాయణ, ఎమ్మెల్యే గంటా పూజలు

సత్యదేవుడి సన్నిధిలో రాష్ట్ర మున్సిపల్‌శాఖ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి పి.నారాయణ, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కుటుంబసభ్యులతో స్వామిని దర్శించి ప్రత్యేకపూజలు నిర్వహించారు. వారికి ఆలయ ఈవో సుబ్బారావు, చైర్మన్ రోహిత్‌లు ఆలయ మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. దర్శనానంతరం పండితులు వేదాశీర్వచనాలు అందజేశారు. సోమవారం సాయంత్రం మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ స్వామిని దర్శించుకున్నారు.

● గెయిల్ సంస్థ డస్ట్‌బిన్స్ అందజేత

సత్యదేవుడి సన్నిధిలో శానిటేషన్ నిర్వహణలో భాగంగా గెయిల్ సంస్థ రూ.17.99 లక్షలతో స్టెయిన్‌లెస్ స్టీల్‌తో తయారుచేసిన తడి, పొడి చెత్త డస్ట్‌బిన్స్‌ను అందజేశారు. వీటిని రాజమండ్రి గెయిల్ సీజీఎం కేవీఎస్ రావు, జీఎం కేబీ నారాయణ, డీజీఎం రాజన్ కరతిస్వరన్ అందజేశారు. ముందుగా వారు స్వామిని దర్శించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించారు. వీరికి ఈవో ఆలయ మర్యాదలతో ఘనస్వాగతం పలకగా వేదపండితులు వేదాశీర్వచనాలు అందజేశారు. అనంతరం పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఈవో వారిని అభినందించారు.

టీడీపీలోకి భారీగా చేరికలు



యనమల సమక్షంలో టీడీపీలో చేరిన బెండపూడి గ్రామస్థులు

తుని రూరల్, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): తుని నియోజకవర్గంలో టీడీపీలో చేరికల పరంపర కొనసాగుతూ ఉంది. ఓటమి ప్రభుత్వంతోనే అన్ని రంగాలకు మేలని భావించిన ప్రజలు టీడీపీలో చేరేందుకు క్యూ కడుతున్నారు. తాజాగా తొండంగి మండలం బెండపూడి సీనియర్ నాయకుడు యనమల రాజేష్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున దళితులు టీడీపీలో చేరారు. వీరికి టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు తేటగుంట క్యాంపు కార్యాలయంలో పార్టీ కండువా కప్పి టీడీపీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు టీడీపీతోనే న్యాయమని, పేద, మధ్య తరగతి కుటుంబాల ఉన్నతికి ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. కార్యక్రమంలో బెండపూడి సాధనాల నూకరాజు, బుసాల శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

భద్రాచలానికి పాదయాత్ర

ప్రత్తిపాడు, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఏలూరు గ్రామం నుంచి భద్రాచలానికి రైతులు, భక్తులు పాదయాత్ర చేపట్టారు. సోమవారం ఉదయం ఏలూరు గ్రామంలో రామాలయం వద్ద నుంచి భక్తులు ఈ పాదయాత్ర చేపట్టారు. 250 కిలోమీటర్ల పైబడి దూరం కలిగిన భద్రాచల క్షేత్రానికి శ్రీరామనవమి కల్యాణోత్సవం తిలకించేందుకు చేరుకునే విధంగా ఈ పాదయాత్ర చేపట్టినట్టు భక్తులు తెలిపారు. పాదయాత్రలో కొట్టేటి నాని, గంటా బాబ్జి, సత్యంశెట్టి సాయి, రాము, కృష్ణ, నాగు, నూకరాజు, సాంబశివ, మహేష్, గౌరీశంకర్ పాల్గొన్నారు. అలాగే ధర్మవరం బొమ్మల రామాలయం వద్ద ఉత్సవాలు ప్రారంభం సందర్భంగా పందిరాట ప్రతిష్టను నిర్వహించారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

ఆదిత్య విశ్వవిద్యాలయానికి బెస్ట్ స్టూడెంట్ చాప్టర్ అవార్డు



బెస్ట్ స్టూడెంట్ చాప్టర్ అవార్డు అందుకుంటున్న దృశ్యం

గండేపల్లి, మార్చి 31(ఆంధ్రజ్యోతి): ఇండియన్ కాంక్రీట్ ఇనిస్టిట్యూట్(ఐసీఐ) ఆధ్వర్యంలో నిర్వహించిన ఐసీఐ అల్ట్రాటెక్ అవార్డు 2024లో ఆదిత్య విశ్వవిద్యాలయం బెస్ట్ స్టూడెంట్ చాప్టర్ అవార్డు గెలుచుకున్నట్టు ప్రోఛాన్సలర్ ఎన్.సతీష్‌రెడ్డి తెలిపారు. ఈ పురస్కార ప్రదానోత్సవం ఈ నెల 28న రాడిసన్ బ్లూ విశాఖపట్నంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఐసీఐ కోఆర్డినేటర్ ఎస్.గోవిందరాజన్, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కోఆర్డినేటర్ బి.రామ్‌సాగర్, విద్యార్థి ప్రతినిధులు హాజరయ్యారు. సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ బి.రామ్మోహన్‌రెడ్డి ఈ అవార్డు అందుకున్నందుకు తన ఆనందాన్ని వ్యక్తం చేస్తూ అధ్యాపకుల కృషి, విద్యార్థుల అంకితభావం ఈ విజయానికి కారణమన్నారు. ఆదిత్య విశ్వవిద్యాలయం ఐసీఐ చాప్టర్ అనేక సాంకేతిక కార్యక్రమాలు, శిక్షణా శిబిరాలు, పరిశోధన కార్యక్రమాలు నిర్వహించడంతో ఈ అవార్డును గెలుచుకోవడం సాధ్యమైందని సతీష్‌రెడ్డి తెలిపారు.

ఎస్.పైడిపాలలో కొనసాగుతున్న పోలీస్ పికెట్

రౌతులపూడి, మార్చి 31(ఆంధ్రజ్యోతి): ఎస్.పైడిపాలలో ఇరువర్గాల ఘర్షణపై పోలీస్ పికెటింగ్ కొనసాగుతోంది. ఘటనపై ప్రత్తిపాడు సీఐ సూరి అప్పారావు విచారణ చేపట్టారు. ఘర్షణకు గల కారణాలను గ్రామస్థులను అడిగి తెలుసుకున్నారు. వైసీపీ కార్యకర్తలు.. టీడీపీ కార్యకర్తలపై దాడిచేసిన విషయంపై స్థానిక టీడీపీ నేతలకు మంగళగిరి మంత్రి నారా లోకేశ్ కార్యాలయం నుంచి ఫోన్ చేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. దాడిలో తీవ్రంగా గాయపడిన పల్లెం సత్యవతి, పల్లెం సాయి, కె.జోగి కాకినాడ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కాగా ఇరువర్గాల ఘర్షణలో గాయపడిన పల్లెం సత్యవతికి తీవ్రగాయాలయ్యాయి. 2006లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల దాడిలో భర్త అచ్చారావు మృతి చెందగా, ప్రస్తుతం వైసీపీ దాడిలో భార్య సత్యవతి తలపై తీవ్రగాయంతో చికిత్స పొందుతోంది.

గుబ్బాలమ్మ జాతరకు ఎమ్మెల్యే నెహ్రూకు ఆహ్వానం



ఎమ్మెల్యేకు ఆహ్వానపత్రిక అందజేస్తున్న కమిటీ సభ్యులు

జగ్గంపేట, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): గోకవరం గ్రామదేవత గుబ్బలమ్మ జాతరకు రావాలంటూ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు ఆలయ కమిటీ చైర్మన్ ఆచంట రాజు ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ మాట్లాడుతూ గుబ్బలమ్మ జాతర మహోత్సవాలు ఈ నెల 29 నుంచి ఏప్రిల్ 3వరకు జరుగుతాయని అమ్మవారిని దర్శనం చేసుకోవాలని ఎమ్మెల్యేను కోరామన్నారు. చైర్మన్ ఆచంట రాజు, గన్నెడ్డి సన్యాసిరావు, గున్నారు లాజర్, ముప్పిడి నాగేశ్వరరావు, టీడీపీ యువ నేత ఆచంట బాబి, ఆలమండ శివాజీ, పీత శ్రీను, వల్లూరి ప్రసాద్, వెన్ను వీరబాబు పాల్గొన్నారు.

డ్వాక్రా మహిళా సంఘాలకు శిక్షణ

కిర్లంపూడి, మార్చి 31(ఆంధ్రజ్యోతి): కిర్లంపూడి వెలుగు కార్యాలయంలో జగపతినగరం క్లస్టర్ పరిధిలోని డ్వాక్రా మహిళా సంఘాలకు వార్షిక రుణ జీవనోపాధిపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఏపీఎం వేదకుమారి, సీసీ బుల్లియ్య మాట్లాడుతూ సోమవరం గ్రామంలో 40మంది మండల సమాఖ్యలకు గాను 70, గెద్దనాపల్లి క్లస్టర్ పరిధిలో 40మంది ప్రతీ సంఘాలకు ఒక మహిళా యానిమేటర్ చొప్పున మండలంలో 2092 సంఘాలకు 418 మందిని ఎంపిక చేశామన్నారు. ప్రతీ సంఘంలో సభ్యురాలు నెలవారీ ఆర్థిక అవసరం గుర్తించి యాప్‌లో డేటా ఎంట్రీ చేస్తారన్నారు. కార్యక్రమంలో ఎస్.శాంత, వై.లోవరాజు, కె.సత్యప్రసాద్ ఉన్నారు.

పట్టణ అభివృద్ధే లక్ష్యం



ఏలేశ్వరంలో వీధి దీపాలు వేస్తున్న దృశ్యం

ఏలేశ్వరం, మార్చి 31(ఆంధ్రజ్యోతి): పట్టణ అభివృద్ధే టీడీపీ లక్ష్యమని పార్టీ పట్టణాధ్యక్షుడు మూది నారాయణస్వామి అన్నారు. సోమవారం నగర పంచాయతీ పరిధి మెయిన్ రోడ్డులో మున్సిపాలిటీ నిధులు సుమారు రూ. 30 లక్షల వ్యయంతో వీధి దీపాలను ప్రారంభించారు. కౌన్సిలర్లు బొదిరెడ్డి గోపి, రాయుడు చిన్న, యండగుండి నాగబాబు, బుగతా శ్రీను, గెద్ద అప్పన్న, సామంతుల గోపీ పాల్గొన్నారు.

పేదలకు అన్నదానం



అన్నక్యాంటీన్‌లో భోజనాలు వడ్డిస్తున్న టీడీపీ నాయకులు

జగ్గంపేట, మార్చి 31(ఆంధ్రజ్యోతి): స్థానిక కాకినాడ రోడ్డులోని ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్‌కు సోమవారం గండేపల్లి మండలం మల్లేపల్లి గ్రామానికి చెందిన దివంగత దిడ్డి వెంకట్రాజు, వెంకటరత్నం దంపతుల జ్ఞాపకార్థం వారి మనవడు చక్రవర్తి, వెంకట్రాజు (చిన్న శ్రీను)ఆర్థిక సాయంతో అన్నదానం జరిగింది. ఎమ్మెల్యే నెహ్రూ హాజరై పేదలకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం పేదవాడి ఆకలి తీర్చాలని అన్న క్యాంటీన్ ఏర్పాటు చేస్తే తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం వాటిని రద్దు చేయడంతో ప్రతిపక్షంలో ఉండి కూడా టీడీపీ ఎక్కడికక్కడ నాయకులు, కార్యకర్తల సహకారంతో అన్న క్యాంటీలు ఏర్పాటు చేశారని, దీనిలో భాగంగా జగ్గంపేటలో మూడేళ్లుగా నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో పోతుల మోహన్‌రావు, కొత్త కొండబాబు, బొల్లంరెడ్డి రామకృష్ణ, యర్రంశెట్టి బాబ్జి, యల్లమిల్లి సీఎం, వేములకొండ జోగారావు, బద్ది సురేష్ పాల్గొన్నారు.

ప్రతి డ్వాక్రా సంఘానికి రుణం అందాలి

● స్త్రీనిధి ఏజీఎం చిట్టిబాబు

శంఖవరం, మార్చి 31(ఆంధ్రజ్యోతి): మండలంలో ఉన్న ప్రతీ డ్వాక్రా సంఘానికి ప్రభుత్వం అందిస్తున్న రుణాలు పూర్తిస్థాయిలో అందాలని స్త్రీనిధి ఏజీఎం చిట్టిబాబు అన్నారు. సోమవారం కత్తిపూడి, శంఖవరం, అన్నవరం గ్రామాల్లో నూతనంగా నియమితులైన ఎన్యూమినేటర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మండలంలో 265 మంది ఎన్యూమినేటర్లను నియమించామని వారు ఆరు సంఘాలకు ఒక్కరుగా ఉంటూ లోన్లు అందరికీ అందుతున్నాయా లేదా అనేవిషయం మీద సర్వే నిర్వహిస్తారని తెలిపారు. కార్యక్రమంలో ఏపీఎం శ్రీనివాస్, రమణ, లత రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

తుమ్మల రమేష్ పరామర్శ

జగ్గంపేట, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): గోకవరం మండలం గోపాలపురంలో చింతల సుబ్బారావు ఇటీవల మృతి చెందాడు. దీంతో ఆయన కుటుంబాన్ని జనసేన ఇన్‌చార్జి తుమ్మలపల్లి రమేష్ సోమవారం పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కార్యక్రమంలో వీరవెల్లి పోసిబాబు, చింతల సుబ్బారావు(కాపు), మాదారపు వీరబాబు, రాజనాల శ్రీను, అడబాల వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.